
భారతమాత సేవలో

జీవించేందుకే మనిషి తినాలి. సమాజ సంక్షేమానికై జీవించాలి.

- డా. బి.ఆర్.అంబేడ్కర్





Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 72 | బుధవారం 06 ఆగస్టు 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## 24 గంటల్లో సుంకాలు పెంచుతా...

- భారత్‌కు మరోసారి ట్రంప్ వార్నింగ్
- రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలుపై ఆగ్రహం
- మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరిక

**న్యూఢిల్లీ- సూర్య వాస్తవం, ఆగస్టు 05:**

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు

2లో



## ఉత్తర కాశీలో జలప్రళయం...

- ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో కుండపోత వర్షం
- ఆకస్మిక వరదలకు పూర్తిగా కొట్టుకుపోయిన ఓ గ్రామం
- పలువురు స్థానికులు గల్లంతైనట్లు సమాచారం
- ధారాలీ మార్కెట్ ప్రాంతంలో భారీ ఆస్తి నష్టం
- సైన్యం, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు
- ముందుగానే అత్యంత భారీ వర్షాల హెచ్చరిక జారీ చేసిన ఐఎండీ

2లో




## ఎస్ఐఆర్‌పై చర్చించాల్సిందే

- ప్రతిపక్షాల ఆందోళన నడుమ గోవా బిల్లు ఆమోదం
- మణిపూర్‌లో మరో ఆరు నెలలు రాష్ట్రపతి పాలన పొడిగింపు

2లో

## ట్రంప్ సుంకాల బెదిరింపులపై
# మోడీ మౌనం దేనికి సంకేతం?

- ఆ వ్యాఖ్యలు సార్వభౌమత్వాన్ని అవమానించడమే
- పార్లమెంట్‌లో నిలదీసిన ప్రతిపక్షాలు



**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, ఆగస్టు 05:**

అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపులపై ప్రధాని మోడీ మౌనం దేనికి సంకేతం ఇస్తుందని ప్రతిపక్ష నేతలు నిలదీశారు. మంగళవారం పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేతలు మాట్లాడుతూ.. ట్రంప్ పదేపదే చేసిన వ్యాఖ్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ మాట్లాడుతూ.. రష్యా చమురు కొనుగోళ్లపై ఇండియాపై సుంకాలను గణనీయంగా పెంచుతానని ట్రంప్ చేసిన

- మిగతా 2లో..

## ఆగస్టు 19 నుంచి
# రాష్ట్రవ్యాప్తంగా 'పీ4' అమలు

- 2029 నాటికి జీరో పావర్టీ సాధించడమే ప్రధాన లక్ష్యం
- 'మార్గదర్శులు' స్వచ్ఛందంగా 'బంగారు కుటుంబాలకు' సాయం
- పేద వృద్ధురాలికి అండగా నిలిచిన పారిశుద్ధ్య కార్మికురాలికి సీఎం ప్రశంస
- పీ4 కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



**అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 05**

డబ్బుతో పని లేదు, స్పందించే మనసుంటే చాలు... పేదలకు అండగా నిలిచేందుకు అదే పెద్ద అర్హత... చిన్న సాయమైనా సరే, కష్టాల్లో ఉన్న కుటుంబానికి అది కొండంత భరోసా ఇస్తుంది... సరిగ్గా ఇదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో పేదరికంపై సరికొత్త యుద్ధానికి రాష్ట్ర ప్రభుత్వం తెరలేపిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మానవతావాదుల భాగస్వామ్యాన్ని జోడిస్తూ 'పీ4' (ప్రజల భాగస్వామ్యంతో పురోగతి, పేదరిక నిర్మూలన) అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. 2029 నాటికి రాష్ట్రాన్ని శూన్య పేదరిక రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా, ఆగస్టు 19వ తేదీ నుంచి ఈ వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు నేడు ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక చేయూత అందుతున్నా, కొన్ని కుటుంబాలకు నైపుణ్యం, మార్గనిర్దేశం, మానసిక స్థైర్యం వంటి అదనపు తోడ్పాటు అవసరమని, ఆ లోటును 'మార్గదర్శకులు' భర్తీ చేస్తారని ఆయన అన్నారు.

**హేమలతే నిజమైన మార్గదర్శి!**

ఈ కార్యక్రమ స్ఫూర్తికి అసలైన నిర్వచనం చెప్పడానికి ముఖ్యమంత్రి అవనిగడ్డకు చెందిన పారిశుధ్య కార్మికురాలు హేమలత ఉదంతాన్ని

- మిగతా 2లో..

## ఆర్టికల్ 370 రద్దుకు ఆరేళ్లు..

- దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్
- ఈ నిర్ణయంతో జాతీయ సమగ్రత బలపడిందని వెల్లడి
- కశ్మీర్‌లో ఐక్యత, సమానత్వం పెరిగాయన్న పవన్
- 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370ని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం - అభివృద్ధి దిశగా జమ్మూకశ్మీర్, లడఖ్ పయనం



**అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 05**

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక స్వయంప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నిర్ణయం దేశ ఐక్యత, సమానత్వాన్ని బలోపేతం చేసే దిశగా వేసిన ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ చట్టం రద్దుతో జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా (జమ్మూకశ్మీర్, లడఖ్) విభజించారు. ఈ ఆరో వార్షికోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. ఈ నిర్ణయం దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య సమానత్వాన్ని పెంపొందించిందని, జాతీయ సమగ్రతను మరింత బలపరిచిందని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో పాలన, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి రంగాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని ఆయన నొక్కి చెప్పారు. అధికారిక గణాంకాల ప్రకారం, 2019 నుంచి ఇప్పటివరకు ఆ ప్రాంతంలో సుమారు 5,600 కోట్ల రూపాయలకు

- మిగతా 2లో..

# ఏపీ బలంగా పుంజుకుంటోంది...

- ఈ వసూళ్లే నిదర్శనం: మంత్రి నారా లోకేశ్
- జూలైలో రికార్డు స్థాయిలో రూ.3,803 కోట్ల జీఎస్టీ వసూళ్లు
- గత ఏడాదితో పోలిస్తే 14 శాతం వృద్ధి నమోదు అని లోకేశ్ వెల్లడి
- దక్షిణాది రాష్ట్రాల్లో ఇదే అత్యధిక వృద్ధి రేటు అని వివరణ



**అమరావతి- సూర్య వాస్తవం, ఆగస్టు 05**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోందని, దీనికి నిదర్శనంగా జూలై నెలలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డు సృష్టించాయని రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## జీవితంలో నేను రెండుసార్లు
# కంటతడి పెట్టుకున్నా

- తాను అమ్మను చూడలేదన్న వెంకయ్యనాయుడు
- ఉప రాష్ట్రపతి అయినప్పటి నుంచి బీజేపీ కార్యాలయానికి వెళ్లలేదని వెల్లడి
- భాష విషయంలో నాయకులు హుందాగా వ్యవహరించాలని హితవు



**న్యూఢిల్లీ- సూర్య వాస్తవం, ఆగస్టు 05:**

తన జీవితంలో తాను కేవలం రెండుసార్లు కంటతడి పెట్టుకున్నానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు కంటతడి పెట్టుకున్నానని

- మిగతా 3లో..

## కూటమి పాలనలో
# అవినీతి పేట్రేగింది

- చంద్రబాబు కూటమి ప్రభుత్వంపై జగన్ ఫైర్
- లిక్కర్, ఇసుక, అమరావతి పనుల్లో భారీగా కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపణ
- ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం
- అధికార దుర్వినియోగంపై న్యాయవాదులు పోరాడాలని పిలుపు - త్వరలో ప్రత్యేక మొబైల్ యాప్ తీసుకువస్తామన్న జగన్



**అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 05**

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో అవినీతి విచ్చలవిడిగా పేట్రేగిపోయిందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యంగా మద్యం వ్యాపారం, అక్రమ ఇసుక తవ్వకాలు, అమరావతి భూముల వ్యవహారాల్లో అవినీతి తారస్థాయికి చేరిందని ఆయన మంగళవారం విమర్శించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పార్టీ లీగల్ సెల్

- మిగతా 3లో..

# 24 గంటల్లో సుంకాలు పెంచుతా...

(మొదటిపేజీ తరువాయి)
చేస్తున్న కారణంగా, భారత్‌పై విధిస్తున్న సుంకాలను వచ్చే 24 గంటల్లో మరింత పెంచబోతున్నట్లు ఆయన మంగళవారం నాడు ప్రకటించారు. ఇప్పటికే ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ రేటును మరింత పెంచుతానని స్పష్టం చేయడం ఇరు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను పెంచేలా ఉంది. సీఎన్‌బీసీకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్‌లో అత్యధిక సుంకాలు ఉన్నాయి. మేము భారత్‌తో చాలా తక్కువ వ్యాపారం చేస్తాం. ముందు 25 శాతానికి అంగీకరించాం, కానీ రాబోయే 24 గంటల్లో దాన్ని గణనీయంగా పెంచాలని నేను భావిస్తున్నాను" అని ట్రంప్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. రష్యా యుద్ధానికి భారత్ తన చమురు కొనుగోళ్ల ద్వారా ఆర్థికంగా సహకరిస్తోందని ఆయన ఆరోపించారు.

**విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఔషధాలపై 250 శాతం సుంకాలు!**

ఈ క్రమంలో ట్రంప్ మరో సంచలన ప్రకటన కూడా చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఔషధాలపై (ఫార్మాస్యూటికల్స్) భారీగా సుంకాలు విధించనున్నట్లు మంగళవారం వెల్లడించారు. అమెరికాలో ఔషధాల తయారీని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సీఎన్‌బీసీకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఈ సుంకాలు క్రమంగా 250 శాతం వరకు చేరవచ్చని స్పష్టం చేశారు. మొదట తక్కువ శాతంతో సుంకాలు ప్రారంభమవుతాయని, ఏడాది నుంచి 18 నెలల వ్యవధిలో వీటిని 150 శాతం, ఆ తర్వాత 250 శాతానికి పెంచుతామని ట్రంప్ వివరించారు. "మా దేశంలోనే ఫార్మాస్యూటికల్స్ తయారు కావాలని మేము కోరుకుంటున్నాం" అని ఆయన అన్నారు. అంతేకాకుండా, రాబోయే వారం రోజుల్లో విదేశీ సెమీకండక్టర్లు, చిప్‌లపై కూడా సుంకాలు విధిస్తామని తెలిపారు.

# కూటమి పాలనలో అవినీతి పేట్రేగింది

(మొదటిపేజీ తరువాయి)
న్యాయవాదుల సమావేశంలో జగన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపులు ప్రమాదకర స్థాయికి చేరాయని అన్నారు. హైదరాబాద్, బెంగళూరు నగరాలతో పోలిస్తే అమరావతి రాజధాని పనులను రెట్టింపు ధరకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం యూనిట్ విద్యుత్‌ను రూ. 2.49కి కొనుగోలు ఒప్పందాలు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం రూ. 4.60కి కొనుగోలు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం సూపర్-6, సూపర్-7 వంటి మోసపూరిత పథకాలతో ప్రజలను మోసం చేసినట్టే, న్యాయవాదులను కూడా వంచిస్తోందని జగన్ అన్నారు. ప్రతి గ్రామంలో బెల్టు షాపులు నడుస్తున్నాయని, పర్మిట్ రూమ్‌లను అక్రమంగా అమ్ముకుంటున్నారని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తున్నారని ఆరోపించారు. చిన్న పరిశ్రమ పెట్టాలన్నా లంచాలు ఇవ్వాల్సిన దుస్థితి నెలకొందని, కొందరు పోలీసు అధికారులే జూదం క్లబ్‌లకు అండగా నిలుస్తున్నారని జగన్ విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయం, ధర్మం కనుమరుగయ్యాయని, ప్రతిపక్షంలో ఉన్నారనే కారణంతో ఎలాంటి ఆధారాలు లేకుండానే వ్యక్తులను జైలుకు పంపుతున్నారని జగన్ అన్నారు. బెదిరింపులతో తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని, ఇది సిగ్గుచేటైన రాజకీయ సంస్కృతి అని అభివర్ణించారు. అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా న్యాయవాదులు ముందుండి పోరాడాలని, బాధితులకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే ఓ కొత్త మొబైల్ యాప్‌ను ప్రారంభించనున్నట్లు జగన్ ప్రకటించారు. ప్రజలు తమకు జరిగిన అన్యాయాలను ఆధారాలతో సహా ఈ యాప్‌లో నమోదు చేయవచ్చని, ఈ సమాచారాన్ని డిజిటల్ లైబ్రరీలో భద్రపరిచి అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ హయాంలో న్యాయవాదుల సంక్షేమ నిధికి రూ. 100 కోట్లు కేటాయించామని, లా నేస్తం పథకం ద్వారా యువ న్యాయవాదులను ఆదుకున్నామని జగన్ గుర్తుచేశారు. కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో తప్పక గుర్తింపు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# ఆగస్టు 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'పీ4' అమలు

(మొదటిపేజీ తరువాయి)
ఉటంకించారు. "ఆమె ఆర్థికంగా నిరుపేద. అయినా తనకంటే కష్టాల్లో ఉన్న ఓ వృద్ధురాలికి అండగా నిలబడింది. రోజూ ఆమె ఇంటికెళ్లి సపర్యలు చేస్తోంది. ఇంతకంటే గొప్ప మానవత్వం ఏముంటుంది? డబ్బున్న వారే దానం చేయాలనేమీ లేదు. ఆదుకోవాలనే సంకల్పం ఉన్న ప్రతి ఒక్కరూ మార్గదర్శి కావచ్చు. హేమలత లాంటి వారే ఈ కార్యక్రమానికి నిజమైన స్ఫూర్తి ప్రదాతలు," అని సీఎం భావోద్వేగంతో ప్రశంసించారు.

**స్వచ్ఛందమే... ఒత్తిడికి తావులేదు!**

సమాజంలో స్థిరపడిన వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పేదరికంలో మగ్గుతున్న 'బంగారు కుటుంబాల'కు చేయూతనివ్వడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని సీఎం స్పష్టం చేశారు. మార్గదర్శుల ఎంపికలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు, బలవంతాలకు తావుండకూడదని అధికారులకు గట్టిగా సూచించారు. "ఇది మానవత్వంతో ముడిపడిన కార్యక్రమం. మనసున్న వారే ముందుకు వస్తారు. గతంలో జన్మభూమి వంటి కార్యక్రమాలను విమర్శించినట్లే, దీన్నీ కొందరు నీరుగార్చాలని చూస్తారు. వాటిని పట్టించుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టికల్ 370 రద్దుకు ఆరేళ్లు..

(మొదటిపేజీ తరువాయి)పైగా పెట్టుబడులు వచ్చాయని, మరో 66,000 కోట్ల రూపాయల విలువైన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ఈ పరిణామాలు కశ్మీర్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు రాజ్యసభలో 125-61, లోక్‌సభలో 370-70 ఓట్ల తేడాతో భారీ మెజారిటీతో ఆమోదం లభించింది. ఈ నిర్ణయం దేశ సమైక్యతను, రాజ్యాంగ సమగ్రతను కాపాడటానికి తీసుకున్న సాహసోపేతమైన చర్యగా పవన్ కల్యాణ్ వంటి నేతలు అభివర్ణిస్తున్నారు.

## ట్రంప్ సుంకాల బెదిరింపులపై
# మోడీ మౌనం దేనికి సంకేతం?

(మొదటిపేజీ తరువాయి)
ప్రకటనపై ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. 'ట్రంప్, తన మధ్య ప్రత్యేక బంధం ఉందని చాలా సంవత్సరాలుగా ప్రధాని చెబుతున్నారు. ఈ స్నేహం చాలా ఖరీదైనదని నిరూపించబడింది. అమెరికాతో మన సంబంధాలు క్షీణించాయని స్పష్టంగా తెలుస్తుంది' అని అన్నారు.

సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ.. రష్యా చమురు కొనుగోళ్లపై ఇండియాపై సుంకాలను గణనీయంగా పెంచుతామని ట్రంప్ చేసిన ప్రకటన బాధ్యతారాహిత్యమైనదని అన్నారు. 'కేంద్ర ప్రభుత్వ ప్రకటనతో డొనాల్డ్ ట్రంప్ వాదనలను తిప్పికొడుతున్నారని అంటున్నారు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు పెద్దయెత్తున ఒప్పందం కుదుర్చుకుంటున్నాయి. అమెరికా, పాశ్చాత్య దేశాల నుంచి చమురు తీసుకుంటున్నారని నాకు సమాచారం ఉంది. బయటకు వారు అమెరికా దాడిని ప్రతిఘటిస్తున్నట్లు కనిపిస్తూ%౯౦% రష్యా నుండి దూరమై, అమెరికా, దాని మిత్రదేశాల నుండి పెద్దయెత్తున చమురు కొనుగోలు చేస్తున్నారు. ఇది దురదృష్టకరం' అని అన్నారు. 'కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్ర ప్రభుత్వ అధికారంలోకి నిరంతరం చొరబడి కీలకమైన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇది ప్రజల జీవితాలను, జీవనోపాధిని ప్రభావితం చేస్తుంది. మొదటిది ఆఫ్‌షోర్ మైనింగ్. రెండవది ఆఫ్‌షోర్ అణు ఖనిజాల మైనింగ్. కాబట్టి, కేంద్ర ప్రభుత్వానికి మా అభ్యర్థన ఏమిటంటే, ఈ విషయాలను తుది నిర్ణయం తీసుకునే ముందు రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించాలి. కేంద్ర ప్రభుత్వం ఇవన్నీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తుంది. ఇది మాకు ఆమోదయోగ్యం కాదు' అని అన్నారు.

శివసేన (యుబిటి) ఎంపి ప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ.. 'రష్యా నుండి చమురు కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌తో యుద్ధానికి మద్దతు ఇస్తున్నామని ట్రంప్ చేసిన ఆరోపణలు పూర్తిగా తప్పు. అమెరికా, యూరోపియన్ యూనియన్ రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తూ ఇండియాపై నిందలు వేయడం ఎలా న్యాయమైనది? అమెరికా నుండి దిగుమతి చేసుకునే వస్తువులపై కూడా సుంకాలు విధించాలి' అని అన్నారు.

ఆర్‌ఎస్‌పి ఎంపి ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్ మాట్లాడుతూ.. 'ట్రంప్ అసమంజసమైన వాదనలు చేస్తున్నారు. మనం అమెరికాకు లేదా మరే ఇతర దేశానికి లోబడి లేమని చెప్పాల్సిన అవసరం ఉంది. మనకు అందరూ సమాన భాగస్వాములు. అటువంటి పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా స్పందించాలి. ట్రంప్ వ్యాఖ్యలన్నీ దేశ సార్వభౌమ స్వభావాన్ని అవమానించడం' అని పేర్కొన్నారు.
సిపిఐ ఎంపి పి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. 'ట్రంప్ అనవసరంగా జోక్యం చేసుకుని పహల్గామ్, కాల్పుల విరమణపై ప్రకటన చేసినప్పుడు ప్రభుత్వం సరిగ్గా స్పందించలేదు. ప్రధాన మంత్రికి సోషల్ మీడియాలో అత్యధిక అనుచరులు ఉన్నారు. వారు ట్రంప్‌కు వ్యతిరేకంగా ఒక్క పోస్ట్ కూడా పెట్టలేదు. ట్రంప్ పరిపాలనలో యుఎస్ ప్రతిరోజూ ఇండియాను అవమానిస్తోంది' అని అన్నారు. శివసేన (యుబిటి) ఎంపి సంజరు రౌత్ మాట్లాడుతూ.. 'ట్రంప్ ఇండియాను పదే పదే బెదిరిస్తున్నా, మన ప్రధాని, ప్రభుత్వం దీనిపై ఒక్క మాట కూడా మాట్లాడేందుకు సిద్ధంగా లేరు. ఇండియాపై ఒత్తిడి తీసుకురావడానికి అధ్యక్షుడు ట్రంప్ ఎవరు? ఇంతకుముందు ఏ రష్యన్ లేదా అమెరికన్ అధ్యక్షుడు కూడా ఇండియా గురించి ఇలా మాట్లాడలేదు' అని అన్నారు.

**నిజమైన భారతీయులెవరో చెప్పేది జడ్జిలు కారు: ప్రియాంక గాంధీ**

నిజమైన భారతీయులెవరో చెప్పేది జడ్జిలు కారని ఎంపి ప్రియాంక గాంధీ అన్నారు. పార్లమెంట్ ఆవరణలో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రశ్నలు వేయడం, ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్ష నేత విధి అని, రాహుల్ గాంధీ చేసింది అదేనని ఆమె అన్నారు. ప్రభుత్వానికి సమాధానం ఇవ్వడం ఇష్టంలేకే ఇటువంటి వ్యూహాలన్నింటినీ ఆశ్రయిస్తారని విమర్శించారు. న్యాయ వ్యవస్థ పట్ల పూర్తి గౌరవం ఉందని, నిజమైన భారతీయుడిని తేల్చేది జడ్జిలు కాదని ఆమె అన్నారు. రాహుల్ గాంధీ సైన్యాన్ని, సైనికులను ఎల్లప్పుడూ గౌరవించారని ఆమె పేర్కొన్నారు. 'పార్లమెంటును కూడా నడపలేనంత బలహీనంగా మారారా? మొత్తం ప్రతిపక్షాలు డిమాండ్ చేసే ఒకే అంశంపై వారు ఎందుకు చర్చలు జరపలేరు?' అని ప్రశ్నించారు.

# ఉత్తర కాశీలో జలప్రళయం...

**ఉత్తరాఖండ్- సూర్య వాస్తవం, ఆగస్టు 05**

దేవభూమి ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు అతలా కుతలం చేశాయి. ఉత్తరకాశీ జిల్లాలో మంగళవారం సంభవించిన కుండపోత వర్షం (క్లౌడ్ బరస్ట్) పెను విషాదాన్ని మిగిల్చింది. హర్సిల్ సమీపంలోని ధారాలీ ప్రాంతంలో ఆకస్మిక వరద పోటెత్తడంతో ఒక గ్రామం పూర్తిగా కొట్టుకుపో యినట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు స్థానికులు గల్లంతైనట్లు సమాచారం అందడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ధారాలీ వద్ద ఉన్న ఖీర్ గధ్ వాగులో నీటిమట్టం ఒక్కసారిగా ప్రమాదకర స్థాయిలో పెరగడంతో వరద నీరు సమీపంలోని మార్కెట్ ప్రాంతాన్ని ముంచెత్తింది. దీనివల్ల తీవ్ర ఆస్తి నష్టం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీస్, అగ్నిమాపక శాఖ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్), భారత సైన్యం రంగంలోకి దిగాయి. విపత్తు సహాయక బృందాలు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభించాయి.

ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ధారాలీ ప్రాంతంలో కుండపోత వర్షం వల్ల జరిగిన నష్టం గురించి తెలిసి చాలా బాధపడ్డాను. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి" అని ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు. సీనియర్ అధికారులతో తాను నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానని చెప్పారు. "అందరూ క్షేమంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. అధికారులు నదీ తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. నదులు, వాగుల వద్దకు వెళ్లవద్దని, పిల్లలు, పశువుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కాగా, ఆగస్టు 4 నుంచి ఉత్తరకాశీ, పౌరీ గఢ్వాల్, టెహ్రీ, చమోలీ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఒకరోజు ముందే హెచ్చరికలు జారీ చేసింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో డెహ్రాడూన్ జిల్లా యంత్రాంగం పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించింది. ముఖ్యమంత్రి ధామి కూడా అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించి సంసిద్ధతను సమీక్షించారు. అయినప్పటికీ ఈ స్థాయిలో నష్టం జరగడం విచారకరం.

## ఎస్ఐఆర్‌పై
# చర్చించాల్సిందే

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, ఆగస్టు 05**

బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై చర్చించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టడం, ప్రభుత్వం ససేమిరా అనడంతో పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడ్డాయి. మంగళవారం లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష ఎంపిలు వెల్‌లోకి దూసుకెళ్లారు. ప్లకార్డులు పట్టుకుని పెద్దపెట్టున నినాదాలు చేశారు. సభలో గందరగోళం నెలకొనడంతో సభను స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. గందరగోళ పరిస్థితుల్లోనే ఎటువంటి చర్చ లేకుండా గోవాలో ఎస్‌టి అసెంబ్లీ నియోజకవర్గాల ప్రాతినిధ్యానికి సంబంధించిన బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. ఇటు రాజ్యసభలోనే ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభ తొలుత మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడగా, తిరిగి ప్రారంభమైన సభలోనూ ఆందోళన కొనసాగడంతో బుధవారానికి వాయిదా పడింది. ఎటువంటి చర్చ లేకుండానే ప్రతిపక్షాల ఆందోళన మధ్య మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించే తీర్మానాన్ని ఆమోదించారు. ప్రతిపక్షాల ఆందోళన మధ్య కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రారు తీర్మానాన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టారు.

**పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్షాల ఆందోళన**

పార్లమెంట్ ఆవరణలో బీహార్‌లో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. మంగళవారం పార్లమెంట్ మకరద్వారం వద్ద ప్రతిపక్ష ఎంపిలు నిరసన చేపట్టాయి. ప్లకార్డులు పట్టుకుని మోడీ ప్రభుత్వానికి, కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాధీ, సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్, ఇతర ప్రతిపక్ష ఎంపిలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏపీ బలంగా పుంజుకుంటోంది...

(మొదటిపేజీ తరువాయి)
తెలిపారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో 2017లో జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ ఎన్నడూ లేనంతగా 2025 జూలై నెలలో రూ.3,803 కోట్లు వసూలైనట్లు లోకేశ్ పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 14 శాతం అధికమని ఆయన వివరించారు. ఈ వృద్ధి రేటు దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యధికమని, దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో మూడో స్థానంలో నిలిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్ మళ్లీ పుంజుకుంది, ఇది ఆరంభం మాత్రమే" అని ఆయన తన ఎక్స్ ఖాతాలో వ్యాఖ్యానించారు.

## జీవితంలో నేను రెండుసార్లు
# కంటతడి పెట్టుకున్నా

(మొదటిపేజీ తరువాయి)
ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కీలక అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా విజయవాడలో బుధవారం 'ఎంపవరింగ్ ఇండియాస్ గ్రీన్ ఫ్యూచర్' పేరుతో గ్రీన్ స్కిల్లింగ్ సదస్సును నిర్వహించనుంది. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ కార్యక్రమంగా దీన్ని అభివర్ణిస్తున్నారు. ఈ సదస్సు ద్వారా సౌర, పవన విద్యుత్ తయారీ, నిర్వహణ వంటి రంగాల్లో వేలాది మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నారు. స్వనీతి ఇనిషియేటివ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్-ఎస్‌డీసీ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సులో మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు 250 మందికి పైగా పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులు పాల్గొననున్నారు. చెప్పారు. తాను తన అమ్మను చూడలేదని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. రెండోది, తనను బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి ఉప రాష్ట్రపతిని చేసినప్పుడు కంటతడి పెట్టుకున్నానని చెప్పారు. తనకు రాజకీయాల నుంచి వైదొలగడం ఇష్టం లేదని ఆయన తెలిపారు. ఉప రాష్ట్రపతి అయినప్పటి నుంచి తాను ఇప్పటి వరకు బీజేపీ కార్యాలయానికి వెళ్లలేదని వెంకయ్యనాయుడు తెలిపారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్ అయిన తర్వాత యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని చెప్పారు. సీనియర్ సంపాదకులు ఇనగంటి వెంకట్రావు రాసిన 'విలీనం-విభజన-మన ముఖ్యమంత్రులు' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి వెంకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పుస్తకాన్ని నేటి యువత తప్పనిసరిగా చదవాలని ఆయన సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పాలన, వారి గురించి అన్ని వివరాలు తెలుస్తాయని చెప్పారు. వ్యూస్ కోసం మనం న్యూస్ రాయకూడదని అన్నారు. మన అభిప్రాయాలను పంచుకోవడానికి కాలమ్స్ ఉన్నాయని చెప్పారు. భాష విషయంలో నాయకులు చాలా హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు. పాత్రికేయంలో కూడా భాష చాలా ముఖ్యమని చెప్పారు.

# రేపు విజయవాడలో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ డ్రైవ్...

**అమరావతి- సూర్య వాస్తవం, ఆగస్టు 05**

గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్ర బిందువుగా మారేందుకు రాష్ట్రం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు రేపు విజయవాడ నోవాటెల్ హెూటల్ లో దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్ ను చేపడుతోంది. దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేయడంతో పాటు సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీ అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్వనీతి ఇనిషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్ ను నిర్వహిస్తు న్నాయి. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్య క్రమంలో 250కి పైగా పరిశ్రమల ప్రతినిధులు, ముఖ్య మైన అభివృద్ధి భాగస్వాములు హాజరుకానున్నారు. భారత ్దేశం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాన్ని సాధించేందుకు వేగంగా అడుగులు వేస్తుండగా... ఆంధ్రప్రదేశ్ ఈ గ్రీన్ వర్క్‌ఫోర్స్ విప్లవానికి కేంద్రబిందువుగా మారనుంది

## సంపాదకీయం

### ట్రంప్ తెంపరితనం...



ట్రంప్ నాలుక ఎప్పుడు మడతెట్టేస్తాడో ఎవరికీ తెలియదు.. ఏం మాట్లాడు తాడో అర్థం కాదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అమెరికా తప్ప ఇతర ఏ దేశంపైన అయినా తన నోటిదూల వ్యక్తం చేస్తుంటాడు. తాజాగా భారత్ పైనే అదే అసహనాన్ని వెళ్లగక్కాడు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీశాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా పేరుపొందిన భారతదేశాన్ని "డెడ్ ఎకానమీ" అని ఆయన వ్యాఖ్యానించడం చాలామందిని ఆశ్చర్యపరిచింది.భారత ప్రధాని నరేంద్రమోదీ నాకు మంచి మిత్రుడు. భారత్ అమెరికాకు మంచి మిత్ర దేశం.. రెండు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారంతోపాటు సైనిక సహకారం బాగుంది' ఇదీ మొన్నటి వరకు ట్రంప్ పలికిన చిలుక పలుకులు. కానీ, ఇప్పుడు భారత్ అన్నా.. మోదీ అన్నా ట్రంప్ నిప్పులు చెరుగుతున్నారు. ఉరిమి చూస్తున్నారు. భారత్‌తో దోస్తీ కటీఫ్ చేసి.. పాకిస్తాన్‌తో మిత్రుత్వం పెంచుకుంటున్నారు. ఇక ప్రతీకార సుంకాలు భారీగా విధించారు. దీంతో భారత్, పాక్ సంబంధాలు దెబ్బతింటున్నాయి. ఈనేపథ్యంలో అసలు ట్రంప్‌కు కోపం ఎందుకు అన్న చర్చ జరుగుతోంది.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుండటం అమెరికాకు ఒక సవాలుగా మారింది. భారత్ వేగవంతమైన ఆర్థిక వృద్ధి, స్వతంత్ర విదేశాంగ విధానం, ఆంక్షలను ఎదుర్కొనే సామర్థ్యం ట్రంప్‌కు ఆందోళన కలిగిస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఫోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లే, ప్రస్తుతం కూడా భారత్ ఈ ఆంక్షలను బలంగా ఎదుర్కొంటోంది.భారత ప్రధాని నరేంద్రమోదీ నాకు మంచి మిత్రుడు. భారత్ అమెరికాకు మంచి మిత్ర దేశం.. రెండు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారంతోపాటు సైనిక సహకారం బాగుంది' ఇదీ మొన్నటి వరకు ట్రంప్ పలికిన చిలుక పలుకులు. కానీ, ఇప్పుడు భారత్ అన్నా.. మోదీ అన్నా ట్రంప్ నిప్పులు చెరుగుతున్నారు. ఉరిమి చూస్తున్నారు. భారత్‌తో దోస్తీ కటీఫ్ చేసి.. పాకిస్తాన్‌తో మిత్రుత్వం పెంచుకుంటున్నారు. ఇక ప్రతీకార సుంకాలు భారీగా విధించారు. దీంతో భారత్, పాక్ సంబంధాలు దెబ్బతింటున్నాయి. అసలు ట్రంప్‌కు కోపం ఎందుకు అన్న చర్చ జరుగుతోంది.భారత్, అమెరికా మధ్య సంబంధాలు చారిత్రకంగా సమతుల్యంగా సాగుతున్నప్పటికీ, ఇటీవలి కాలంలో డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా, భారత్‌పై కోపంతో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. భారత్ ఆర్థిక వృద్ధి, విదేశాంగ విధానం, వాణిజ్య ఒప్పందాలపై స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలు ఈ ఉద్రిక్తతకు కారణాలుగా కనిపిస్తున్నాయి.అమెరికా డెయిరీ ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేయడానికి నిరాకరించడం ట్రంప్ కోపానికి ఒక ముఖ్య కారణం. చైనా అమెరికా డెయిరీ ఉత్పత్తులను కొనుగోలు చేయకపోవడంతో, భారత్‌ను కొత్త మార్కెట్‌గా చూసిన అమెరికా, ఈ విషయంలో నిరాశకు గురైంది. అమెరికాలో పశువులకు మాంసాహార ఆహారం ఇవ్వడం వల్ల ఉత్పత్తి అయ్యే పాల ఉత్పత్తులు భారత సాంస్కృతిక, ఆహార ఆచారాలకు అనుగుణంగా లేకపోవడంతో ప్రధాని మోదీ ఈ ఒప్పందాన్ని తిరస్కరించారు. ట్రంప్ దీనిని అమెరికా ఆర్థిక ప్రయోజనాలకు అడ్డంకిగా భావించారు.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం అమెరికాకు మరో కీలక సమస్యగా మారింది. రష్యా?ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆర్థికంగా మద్దతు ఇస్తున్న దేశంగా భారత్‌ను అమెరికా దృష్టిలో ఉంచింది. ఈ యుద్ధం ఆగితే ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాలను స్వాధీనం చేసుకోవాలన్న ట్రంప్ ఆలోచనకు భారత్ అడ్డంకిగా కనిపిస్తోంది. భారత్ యొక్క ఈ విదేశాంగ విధానం, తన శక్తి అవసరాలను స్వతంత్రంగా నిర్వహించుకునే ప్రయత్నంగా ఉన్నప్పటికీ, అమెరికా దీనిని తమ భౌగోళిక రాజకీయ లక్ష్యాలకు వ్యతిరేకంగా భావిస్తోంది.పాకిస్తాన్‌లోని అణ్వాయు ధాలపై అమెరికా పెట్టిన నియంత్రణ ఆపరేషన్ సిందూర్ ద్వారా బహిర్గత మవడం అమెరికాకు, ముఖ్యంగా ట్రంప్‌కు తీవ్ర ఆఘాతం కలిగిం చింది. ఈ ఆపరేషన్ ద్వారా అమెరికా రహస్య ఎజెండా బయటపడడంతో, భారత్ దాని విదేశాంగ విధానంలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఈ సంఘటన భారత్?పాకిస్తాన్ సంబంధాల్లో అమెరికా పాత్రను ప్రశ్నార్థకం చేసింది, ఫలితంగా ట్రంప్ భారత్‌పై కోపాన్ని మరింత పెంచింది. భారత్-పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపివేయడంలో తామే కీలక పాత్ర పోషించామని ట్రంప్ పదే పదే చెప్పుకుంటున్నారు. భారత్ ప్రధాని మోదీ ఈ విషయంలో మూడో దేశం జోక్యం లేదని పార్లమెంటులో స్పష్టం చేశారు. ఈ ప్రకటన ట్రంప్ వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసింది. భారత్ ఈ స్వతంత్ర ధోరణి, అమెరికా ఆధిపత్య ఆలోచనలకు వ్యతిరేకంగా ఉండటం ట్రంప్ కోపానికి మరో కారణంగా మారింది.అమెరికా వాణిజ్య ఒప్పందాల్లో తన షరతులను రుద్దేందుకు ప్రయత్నించినప్పటికీ, భారత్ తన ఆర్థిక ప్రయో జనాలను కాపాడుకోవడంలో దృఢంగా ఉంది. ఈ నేపథ్యంలో, ట్రంప్ భారత ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ విధించారు. అయితే, భారత్ ఈ ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, పరస్పర ప్రయోజనాల ఆధా రంగా మాత్రమే ఒప్పందాలకు సిద్ధమని స్పష్టం చేసింది. ఈ ధోరణి ట్రంప్‌కు మరింత కోపం తెప్పించింది.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుండటం అమెరికాకు ఒక సవాలుగా మారింది. భారత్ వేగవంతమైన ఆర్థిక వృద్ధి, స్వతంత్ర విదేశాంగ విధానం, ఆంక్షలను ఎదుర్కొనే సామర్థ్యం ట్రంప్‌కు ఆందోళన కలిగిస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఫోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లే, ప్రస్తుతం కూడా భారత్ ఈ ఆంక్షలను బలంగా ఎదుర్కొంటోంది.

# ఆపరేషన్ కుంకీ విజయవంతం



**తిరుపతి - సూర్య వాస్తవం**

రాష్ట్రంలో 'ఆపరేషన్ కుంకీ' మొదలైంది. కర్ణాటక నుంచి తెచ్చిన కుంకీ ఏనుగులతో చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతమైంది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న ఏనుగుల గుంపును కుంకీలు దారి మళ్లించి, అడవుల్లోకి తరిమికొట్టాయి. కృష్ణ, జయంత్, వినాయక అనే పేరు గల కుంకీలు అటవీ ఏనుగులు పంటల వైపు రాకుండా అడ్డుకున్నాయి. మొగిలి గ్రా మ ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉంద నే సమాచారంతో అధికారులు కుంకీ ఆపరేషన్ నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వర కూ సాగిన ఈ ఆపరేషన్‌లో కృష్ణ అనే కుంకీ చాలా చురు గ్గా పాల్గొందని అటవీశాఖ అధికారులు సోమవారం తెలిపారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తెచ్చాక రెండు నెలల శిక్షణ అనంతరం ఈ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుందన్నారు.

తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపడతామన్నారుమామిడి తోటలు, అరటి తోటలు, మిర్చి తోటలు ఏ పంటనైనా నాశనం చేస్తున్నాయి. రైతులు కాపలా కాసినా ఏం లాభం లేదు. కొన్నిసార్లు ఇంటి పెరటిలోకి వచ్చేసి, గదుల వరకూ చేరిపోయాయి. అటవీ శాఖ ఎంత ప్రయత్నించినా ఏనుగుల గుంపు అదుపులోకి రాలేదు. అక్కడే రంగంలోకి దిగింది 'ఆపరేషన్ కుంకీ'! ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు అటవీ శాఖ ఒక ప్రత్యేక యోచనకు వెళ్లింది. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అటవీ శాఖ మంత్రి కూడా కావడంతో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి కుంకీ ఏనుగులు తీసుకురావాలని నిర్ణయించారు. వీటిని సాధారణ ఏనుగులా అనుకోవద్దు. ఇవి ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఏనుగులు. అడవిలో దారి తప్పిన, అల్లరి చేస్తున్న, ప్రజలకు ముప్పుగా మారిన ఏనుగుల్ని దారి మళ్లించడంలో ఇవి గజదళ పటాపంజలాలు. ఈసారి కృష్ణ, జయంత్, వినాయక్ అనే మూడు కుంకీ ఏనుగులు రంగంలోకి దిగాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన ఆపరేషన్‌లో ఇవి అద్భుతంగా పని చేశాయి. మొగిలి ప్రాంతంలో సంచరిస్తున్న ఏనుగుల గుంపును పంటప్రాంతాల వైపు రాకుండా అడ్డుకుని, అటవీ దారుల్లోకి మళ్లించాయి. ఎంతోకాలం తర్వాత వచ్చిన గెలుపు శబ్దం రైతులకు ఇది చిన్న విజయం కాదు. ఇది పంట రక్షణ కాదే కాదు.. ప్రాణాల రక్షణ. గత కొన్ని వారాలుగా సరిహద్దు ప్రాంత రైతులు, గ్రామస్థులు భయంతో ఇళ్లే వదిలిపెట్టి పొలాల్లోకి వెళ్లటం మానేశారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడం వల్ల, ఆ గ్రామాల్లో మళ్లీ కాస్త నిశ్చింత శాసనం నెలకొంది. ఇది కేవలం మొదటి ఆపరేషన్ మాత్రమే. కుంకీ ఏనుగులను రాష్ట్రానికి ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అటవీ శాఖ అధికారులకు, మావటిలకు, కావడిలకు అభినందనలు తెలియజేశారు.

కుంకీ ఏనుగులు అంటే ఏమిటి? వీటి ప్రత్యేకత ఏంటి? కుంకీలు అంటే ఏనుగుల మధ్య అంతరంగిక భాషను, సంకేతాలను అర్థం చేసుకునే శిక్షణ పొందిన ప్రత్యేక ఏనుగులు. ఇవి సాధారణ గజరాజుల్లా అల్లరి చేయవు. మార్గదర్శకుల్లా, నియంత్రకుల్లా పని చేస్తాయి. అడవిలో తప్పిపోయిన ఏనుగులకు ఇది నీ దారి కాదు.. వెనక్కి వెళ్లు అన్నట్టుగా సంకేతాలు ఇస్తాయి. అటవీ శాఖ అధికారులు, మావటిలు వీటిపై అధిక నియంత్రణ కలిగి ఉంటారు కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇలాంటివి చాలా విజయవంతంగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు ఆ మోడల్‌ను మొదటిసారి ఏపీకి తీసుకురావడం ఇది. రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్‌లోనే మంచి ఫలితాలు రావడం ప్రభుత్వ ప్రణాళికా విజయంలో భాగం అని చెప్పొచ్చు. ఈ తరహా చర్యల అవసరం ఎందుకు ఏర్పడింది? పర్యావరణ మార్పులు, అడవుల సంకుచితత వల్ల జంతువులు నివాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. వాటికి ఆహారం దొరకడం లేదంటే, తాగునీటి కోసం బయటకు వస్తున్నాయి. కానీ వాటివల్ల పంటలు నాశనం అవుతున్నాయి. కొన్నిసార్లు ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతోంది. ఏను గులు అతి పెద్ద వన్య మృగాలు కావడంతో, ఇవి రోడ్డుపైకి వచ్చాయంటే ఆ ప్రాంతమంతా అల్లకల్లోలం అవుతుంది. అందుకే వాటిని హింసించ కుండా, వాటిని గమనించగలిగే, క్రమబద్ధంగా అడవిలోకి మళ్లించగలిగే మార్గంగా కుంకీలు ఉపయోగపడతాయి. ఇదే మొదటి అడుగు.. మరెన్నో ముందున్నాయి! పవన్ కళ్యాణ్ చెప్పినట్టుగా ఈ విజయవంతమైన మొదటి ఆపరేషన్‌తో ఏపీ ప్రభుత్వం ఆపరేషన్ కుంకీని మరింత విస్తరించబోతోంది. తదుపరి ఆపరేషన్‌ను పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు ఏర్పాట్లు మొదలయ్యాయి. సరిహద్దు రైతులకు భరోసా ఇవ్వడమే కాకుండా, వన్యప్రాణుల్ని హింసించకుండా నిర్వహించే విధానానికి ఇది మార్గదర్శకమవుతుంది. ఏనుగులు అడవిలో ఉన్నాయంటే.. అటవీ సంపద. కానీ అదే ఏనుగులు గ్రామాల్లోకి వస్తే ప్రమాదం. ఈ రెండు మధ్య సానుకూల సమతుల్యత కోసం కుంకీ ఏనుగుల జోక్యం అనివార్యం. ఈ విజయ వంతమైన ఆపరేషన్‌కు అటవీ శాఖకు అభినందనలు తెలపాల్సిందే. అదే సమయంలో, రైతులకు నిజమైన భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం చూపుతున్న తక్షణ చర్యలకు ప్రజల నుంచే మంచి స్పందన రావాలి. ఆపరేషన్ కుంకీతో సరిహద్దు ప్రాంత రైతులకి భరోసా. ? కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం? పంటల్ని ధ్వంసం చేస్తున్న ఏనుగుల్ని.. కుంకీలు దారి మళ్లించాయి? తొలి ఆపరేషన్ విజయవంతం చేసిన అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలంటూ ట్వీట్ చేశారు. ఏనుగుల గుంపుల బారి నుంచి పంటలు, ప్రజల ప్రాణాలను కాపా డే దిశగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్ర భుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తోందని, ఈక్రమంలో కుంకీలతో చేపట్టిన తొలి ప్రయత్నం ఫలించడానికి కృషి చేసిన మావటీలు, అటవీ అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. అడగ్గానే కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక సీఎం సిద్దరామయ్య, అటవీమంత్రి ఈశ్వర్ ఖండ్రేకు పవన్ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

# స్త్రీ శక్తికి అంతా సిద్ధం




**ఏలూరు - సూర్య వాస్తవం**

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఓ చక్కని స్వేచ్ఛ దక్క బోతోంది. పొద్దున్న బయటకి వస్తే.. బస్సు ఎక్కాలనిపిస్తే.. టికెట్ విషయంలో ఆలోచించాల్సిన పనిలేదు. ఎందుకంటే ఆ రోజు నుంచి ఏపీలో అమలు కానున్నది.. మహిళల ఉచిత బస్సు పథకం. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఇది ఒకటి. ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు నిజమైన ప్రయాణ స్వాతంత్ర్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఎక్కడి నుంచి ఎక్కడికైనా.. టికెట్ లేదు! ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించాలన్నా టికెట్ తీసుకోవాల్సిన అవసరం లేదు. ఉచిత బస్సు ప్రయాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సన్నాహాలు పూర్తిచేసింది. మొదటి విడతగా 6,700 బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటిలో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి తరగతులు ఉన్నాయి. అంటే ఒకే రూల్.. ఈ కేటగిరీలో ఉన్న బస్సుల్లో ప్రయాణించండి, టికెట్ అడగరు! ప్రతి రూపాయి ప్రజలకే? ఖర్చు ఏటా రూ.1,950 కోట్లు ఉచిత ప్రయాణం అంటే ఖర్చు లేనట్టు కాదు. ప్రభుత్వం మాత్రం బడ్జెట్ మీద భారీ భారం వేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఏటా రూ.1,950 కోట్లు ఖర్చు చేస్తూ.. రాష్ట్రంలోని మహిళల ప్రయాణ భద్రత, ఆర్థిక స్వేచ్ఛ కోసం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఇది ఓ పెట్టుబడి లాంటిది.. మహిళల అభివృద్ధిలో పెట్టే పెట్టుబడి! ముగ్గురు మంత్రుల అధ్యయన యాత్ర ముగ్గురు మంత్రులతో కలిసి మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకి వెళ్లారు. అక్కడ ఉచిత బస్సు పథకం ఎలా అమలవుతోంది? ప్రజలకు ఏమవుతుంది? ప్రభుత్వం ఎలా నడుపుతోంది? అన్నీ తెలుసుకున్నారు. ఆ అనుభవాన్ని మిక్స్ చేసి, ఏపీలో మరింత మెరుగ్గా అమలు చేయాలన్న లక్ష్యంతో పథకాన్ని రూపొందించారు. బస్టాండ్లు కూడా కొత్తగా మారనున్నాయి బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇస్తున్నామంటే.. బస్టాండ్లు అలాగే వదిలేస్తారా? ఖచ్చితంగా కాదు అంటోంది ప్రభుత్వం. బస్టాప్‌లు, బస్టాండ్లలో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కుర్చీలు, ఫ్యాన్‌లు, పెయింటింగ్స్, మరమ్మతులు.. అన్నీ బస్టాండ్‌లో కనిపించేలా మార్పులు తెస్తున్నారు. ప్రయాణం సులభంగా ఉండాలి, తలుపు వద్దే ఆగిపోయే భయం లేకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఆలోచన. ఉచిత ప్రయాణం ఇవ్వడమే కాదు.. భవిష్యత్ దృష్టితో ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో చేర్చనున్నారు. దీని వల్ల పర్యావరణంపై ప్రభావం తక్కువగా ఉండటంతో పాటు, నిర్వహణ ఖర్చు తగ్గుతుంది. దీంతో ఎక్కువ బస్సులు, ఎక్కువ సర్వీసులు ఇవ్వడానికీ అవకాశం ఉంటుంది. మహిళలకు ప్రయాణ సౌలభ్యం, రాష్ట్రానికి గ్రీన్ ఫ్యూచర్. త్రిసభ్య కమిటీ నిర్ణయం.. ఈ పథకం అమలు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ అన్ని అంశాలు సమీక్షించి నిర్ణయం తీసుకుంది. ఇక ఆసక్తికర విషయం ఏంటంటే.. తెలంగాణ, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఉన్న ఉచిత బస్సు పథకాలను ఆధారంగా తీసుకుని, మరింత సమగ్రంగా ఏపీలో అమలు చేయనున్నారు. అక్కడ కనిపించిన లోపాలను ఇక్కడ రాకుండా చూసే విధంగా ఏర్పాట్లు చేశారు. మహిళలకు ఇది ఓ ప్రయాణం కాదు? మార్పు ప్రారంభం! ఉచిత బస్సు పథకం అంటే కేవలం ప్రయాణానికి ఓ సదుపాయం మాత్రమే కాదు. ఇది మహిళల కోసం అందించబోయే స్వేచ్ఛ, భద్రత, అభివృద్ధికి దారి తీసే మార్గం. ఉద్యోగం కోసం బయటికి వెళ్ళే అమ్మాయికి, డిగ్రీకి కాలేజీకి వెళ్ళే విద్యార్థినికి, మార్కెట్‌కి వెళ్ళే మహిళలకు ప్రతి ఒక్కరికీ ఇది చక్కని అవకాశంగా మారనుంది. ఫైనల్ మెసేజ్.. టికెట్ లేకపోయినా హక్కు ఉంది! ఈ ఆగస్టు 15వ తేదీ నుంచి బస్సు ఎక్కేటప్పుడు మీ చేతిలో టికెట్ లేకపోయినా గుండెల్లో ఓ గర్వం ఉంటుంది. అది హక్కుగా వచ్చిన ప్రయాణ స్వేచ్ఛ గర్వం. ఇక ఏపీలో మహిళలకు బస్సు టికెట్ తీసుకోవాల్సిన రోజులు పోయాయి. ప్రయాణానికి రెడీ అయితే చాలు.. ప్రభుత్వం టికెట్ తానుగా వేస్తోంది!

# పర్యటనలకే పరిమితమా..!



**విజయవాడ - సూర్య వాస్తవం**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లా పర్యటనల్లో ఊపు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వైసీపీ గత ఐదేళ్ల పాలనపై మాత్రం ప్రజల మనసుల నుంచి తొలగి పోలేదు. జిల్లా పర్యటనలు సక్సెస్ అయినంత మాత్రాన సరి పోదు. గ్రౌండ్ లెవెల్ లో ఓటు బ్యాంకును పెంచుకునే ప్రయ త్నం చేయాల్సి ఉంటుంది. కానీ జగన్ ఆ పని చేయకుండా తాను జిల్లాల్లో పర్యటిస్తూ కేవలం క్యాడర్, లీడర్ కు దగ్గర వుతున్నారు తప్పించి గత ఎన్నికల సమయంలో దూర మయిన వర్గాలను దగ్గరకు చేసుకునే ప్రయత్నం మాత్రం చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం పర్యటనలతోనే పార్టీకి హైప్ తెచ్చే ప్రయత్నం కొంత వరకూ సక్సెస్ అవుతుందేమో కాని, గెలిచేటంత లేదని మాత్రం వైసీపీ నేతలే చెబుతున్నారు. జగన్ జిల్లాల పర్యటనలు కూడా అధికార పక్షానికి విమర్శలు చేయడానికి ఊతమిచ్చే విధం గానే మారుతున్నాయి. పరామర్శల పేరుతో జగన్ జైలు యా త్రలు చేస్తున్నారు తప్పించి ప్రజలకు ఉపయోగపడే పర్య టనలు చేయడం లేదని పార్టీ నేతలే అంటున్నారు. ఇప్పటి వరకూ కేసులు నమోదయి జైళ్లలో ఉన్న నేతలను, జిల్లాల్లో పార్టీ ముఖ్య నేతల పరామర్శలకే పరిమితమవుతున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయక పోవ డంపై జగన్ క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను పార్టీ నేతలకు, కార్యకర్తలకే వదిలేశారు. తాను మాత్రం ఇప్పటి వరకూ ప్రజా సమస్యలపై ఆందోళనకు మాత్రం దిగలేదన్నవిమర్శలు సొంత పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నాయి. రైతుల సమ స్యలపై గుంటూరు, పొదిలి, బంగారు పాళ్యం వెళ్లినప్పటికీ ఎక్కువ యాత్రలు నేతల పరామర్శకేనని అంటున్నారు. 2019 ఎన్నికలకు ముందు జరిగిన విషయాలను ఈ సంద ర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. గతంలో జగన్ వివిధ అం శాలపై నిరాహార దీక్షలతో పాటు ధర్నాలుకూడా చేశా రని, కానీ ఇప్పుడు ఆందోళన విషయంలో మాత్రం పాలు పంచు కోకుండా నేతలకే అప్పజెప్పడంపై కొందరు నేతలు కూడా అభ్యంతరం తెలుపుతున్నారు. ఆ దీక్షలు.. ధర్నాలు జగన్‌ను లీడర్‌గా చేశాయి. కానీ ఇప్పుడు మాత్రం పరామ ర్శలకు, ఓదార్పు యాత్రలకు మాత్రమే పరిమిత మవు తున్నా రని, గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలపై అధికార పార్టీ దూ కుడు పెంచుతుంటే జగన్ మాత్రం నిదానంగా వ్యవహ రించడం మాత్రం క్యాడర్‌ను కూడా ఒకింత అయో మయం లోకి నెడుతుంది. ఇప్పటికైనా జగన్ ప్రజా సమస్య లపై నేరు గా పోరాటం చేస్తే గెలుపునకు దగ్గరవుతామన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## గోదావరి వృధా జలాలను
# వినియోగించుకుంటే నష్టమేంటి?

**- బిఆర్ఎస్ నేత హరీష్ రావును ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్సీ**
**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు**



**కుప్పం– సూర్య వాస్తవం, ఆగస్టు 5:** సముద్రంలోకి వృధాగా పోయే గోదావరి జలాలను వినియోగి ంచుకుంటామని తాము చెబుతుంటే ఇందులో కుట్ర దాగుందని బిఆర్ఎస్ నేత హరీష్‌రావు చెప్పడం ఏమిటో తమకు అర్థం కావడం లేదని మాజీ శాసనమండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు ప్రజలు ఎక్కడున్నా ఏ రాష్ట్రంలో ఉన్నా వారి సంక్షేమాన్నే మేం కోరుకుంటామని అందులో తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతంలో ఉన్న అనేక ప్రాజెక్టులకు శంకు స్థాపనలు చేశామన్నారు.వాటి ప్రారంభోత్సవాలు పూర్తి చేసి నీళ్లందించిన తెలుగుదేశం పార్టీ తెలంగాణకు ఎందుకు అన్యాయం చేస్తుందని ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలపై తాము ఎందుకు కుట్రలు పన్నుతామని, తమకు ఆ అవసరం లేదన్నారు. వృధాగా పోయే జలాలను వినియోగించుకుంటా మని మా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ చెబితే ఇందులో కుట్ర కోణం ఏముందో హరీష్ రావుచెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీ కుట్ర పన్నుతోం దంటూ హరీష్ రావు చేసిన ప్రకటన వెనుక తాము అనుకున్న విధంగా కుట్రలు చేయలేక పోతున్నామనే ఆందోళనే ఎక్కువగా కనిపిస్తోందని ఆ ప్రకటనలో దుయ్యబట్టారు.

మీరు రాజకీయంగా లబ్ది పొందాల నుకుంటే మీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇతరాత్ర అంశాలను ప్రస్తావించుకోండి మీ రాజకీయం మీరు చేసుకోండి. అంతే కానీ సెంటిమెంటును రెచ్చగొట్టి లబ్ది పొందేలా వ్యవహ రించడం సరికాదని హరీష్ రావుకు హితవు పలికారు. సెంటి మెంటును రెచ్చగొట్టడం, రాజకీయంగా పబ్బం గడుపుకోవడం మీకు అలవాటైన వ్యవహారం మీరు రాజకీయంగా బల హీనంగా ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సెంటిమెంట్ రాజేసి రాజకీయం చేసిన మీ నైజం అందరికీ తెలిసిందేనని అన్నారు. కాళేశ్వరానికి అనుమతులు లేవని లోకేష్ మాట్లాడలేదు ఆ విషయాన్ని హరీష్ రావు గుర్తుంచుకోవాలి. పూర్తి స్థాయి అనుమతులు రాకుండానే కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభించారని మాత్రమే గుర్తు చేశారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును మేమేనాడూ వ్యతిరేకించ లేదు. పైగా ఎగువన ప్రాజెక్టులు కట్టు కున్నా మాకెంలాంటి అభ్యంతరం లేదని మా ముఖ్య మంత్రి చెబుతున్నారని అన్నారు. లోకేష్ ని ఉద్దేశించి మీ కామెంట్లు చూస్తుంటే మీ బాధ బనకచర్ల గురించి కాదని మద్యం చిక్కుల్లో చిక్కుకున్న మీ మిత్రుడు జగన్ మోహన్ రెడ్డి గురించి అని అర్థం అవుతుందన్నారు. గురు వులు, గురు దక్షిణలు గురించి ఏదేదో మాట్లాడు తున్నారు. మీ మామ కేసీఆర్ కూడా మా చంద్రబాబు శిష్యుడే ఆ విషయం గుర్తుంచుకోండి.

అయినా గతం లో మీ మామ కేసీఆరే రాయలసీమను రతనాల సీమగా చేస్తామని ప్రకటించారు. మీరేమో రాయలసీమకు లబ్ది చేకూర్చే ప్రాజెక్టును అడ్డుకుంటున్నారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల కేవలం ఏపీకే కాదు తెలంగాణకు మేలు జరుగుతుందనే విషయం తెలంగాణ ప్రజలకు తెలిసిన హరీష్‌రావుకు తెలవకపోవడం విచారకరమని మాజీ మంచి కోనవారి శ్రీనివాసులు ఆ ప్రాంతంలో పేర్కొన్నారు.

## 5 నుంచి 15 వరకు హర్ ఘర్ తిరంగ
# ప్రచారాన్ని ఘనంగా నిర్వహించాలి

**- ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం, ఆగస్టు 05 :** అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగ ప్రచారాన్ని ఘనంగా నిర్వహించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. అన్ని శాఖలతో సజావుగా సమన్వయం కోసం జిల్లా పర్యాటక అధికారి ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ప్రభుత్వ సూచనలను పాటిస్తూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాలని నిర్వహించాలని సూచించారు. ఈనెల 5వతేదీన జిల్లా అధికారి నియంత్రణలో జాతీయ జెండాలతో సెల్ఫీ ఫోటోలు తీయడం, సిబ్బంది అందరితో సెల్ఫీ అప్‌లోడ్ చేయడం చేయాలి. ఈ నెల 6వతేదీన దేశభక్తి గీతాల నిర్వహణ, దేశభక్తి నాటకం/మోనో యాక్షన్ ప్రదర్శనలు, పాఠశాల, కళాశాలలలో తిరంగ గీతం వాయించడం. తిరంగ ప్రేరేపిత కళతో పాఠశాల గోడలు, బోర్డులను అలంకరించడం, పాఠశాలలు మరియు అన్ని బహిరంగ ప్రదేశాలలో తిరంగ ప్రదర్శన, తిరంగ చరిత్రపై క్విజ్ విద్య కార్యక్రమాలు నిర్వహించడం, తిరంగ రాఖీ తయారీ పోటీలు మరియు వర్క్‌షాప్‌లు త్రివర్ణ థ్రెడ్‌తో కూడిన ఏదైనా కార్యాచరణ చేపట్టడం చేయాలి. డిఈఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను చేయాలి. ఈనెల 7వతేదీన తిరంగా ర్యాలీలు నిర్వహించాలి. జిల్లా అంతటా స్వయం సహాయక సంఘాలు తిరంగ మేళా నిర్వహణ. తిరంగ రంగు థీమ్ వస్తువుల అమ్మకం సెల్ఫీ బూత్‌ల ఏర్పాటు చేయాలి. వీటిని డిఆర్డీఏ పిడి ఆధ్వర్యంలో చేపట్టాలి.

- ఈనెల 8వ తేదీన అనంతపురంలో రన్/మారథాన్‌తో తిరంగ కచేరీ నిర్వహణ. తిరంగ డోర్ టు డోర్ సందేశాన్ని యువత స్వీకరించమని ప్రోత్సహించండి మరియు ఇతరులు జెండాను ఎగురవేయడానికి మరియు తిరంగ సెల్ఫీలను అప్‌లోడ్ చేయడానికి ప్రేరేపించండి. హెచ్ జి టి వెబ్‌సైట్ మరియు కంప్లైయన్స్ నుండి వాలంటీర్ సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి. ఆగస్టు 15న జరిగే వేడుకలకు జాతీయ జెండా ఎగురవేయాలి. వీటిని డిఎస్డిఓ ఆధ్వర్యంలో నిర్వహించాలి.

- ఈనెల 11వతేదీన టాప్ 10 వాలంటీర్లను ఆహ్వానించండి. అన్ని ప్రభుత్వ భవనాలు, స్మారక చిహ్నాలు, వంతెనలు, మార్కెట్లు, హెూటళ్ళు, ఆనకట్టలు , వీధులకు మూడు రంగుల లైటింగ్ మరియు అలంకరణలు చేయాలి.

- ఈనెల 12వతేదీన 2023లో నిర్మించిన శిలాఫలకాల వద్ద స్థానిక నాయకులు మరియు ఎన్ఆర్ఈజీఎస్ వేతనదారులతో జాతీయ జెండా ఎగురవేయడం ప్రారంభించాలి. స్వచ్ఛ భారత్ మిషన్ మరియు జల్ జీవన్ మిషన్ కింద గ్రామాలు/గ్రామ పంచాయతీలలో వరుస కార్యకలాపాలను నిర్వహించడం. కమ్యూనిటీ క్లీన్ అప్ డ్రైవ్‌లు, వాష్ ఆస్తుల శుభ్రత, అవగాహన కార్యకలాపాలు, నీటి సంరక్షణ మరియు కీలకమైన వాసిహ్ మౌలిక సదుపాయాలు, అమృత్ సరోవర్లు, ప్రజా ప్రదేశాలలో జెండా ఎగురవేత వేడుకలు చేయాలి. డ్వామా పిడి వీటిని మానిటర్ చేయాలి.

- ఈనెల 13వతేదీన తిరంగ నివాళి..స్థానిక కార్యక్రమాలు, తిరంగ ర్యాలీలు లో ధైర్యవంతులైన హృదయాలను/స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబాలను గౌరవించడం చేయాలి. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు ఈ కార్యక్రమం చేపట్టాలి. ప్రధాన బహిరంగ ప్రదేశాలలో గీతం మరియు దేశభక్తి గీతాలు, తిరంగ యాత్రలను నిర్వహించండి. చేతుల్లో మూడు రంగుల వస్త్రాలు/జెండాలను చాలా పొడవుగా పట్టుకుని, పొడవైన మానవ గొలుసును సృష్టించండి.

- ఈనెల 14వతేదీన జిల్లా మండలం/గ్రామం/వార్డు కార్యదర్శులు తిరంగ యాత్రని డిపిఓ నిర్వహించాలి.

- ఈనెల 15వతేదీన జిల్లాలోని అన్ని విభాగాలు జాతీయ జెండాను ఎగురవేయడం చేయాలి. జిల్లాలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాలను విజయవంతం చేయాలి.

## మాట తప్పని మడమ తిప్పని నాయకుడు
# ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**- ఏడాదిలోనే సూపర్ సిక్స్‌లో ఉన్న హామీలన్నీ అమలుపరిచిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి**
**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు గాజుల ఖాదర్ భాషా**



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, ఆగస్టు 5:** ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారంగా సూపర్ సిక్స్ హామీలన్నీ కూడా నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ.. ఆగస్టు ఒకటి నుంచి కొత్తగా 1, 09,155 వితంతువుల పెన్షన్ లు పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం, ఆగస్టు రెండవ తేదీన 46 , 85,838 మంది రైతు కుటుంబాలకు 7000 రూపాయలు చొప్పున అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ యోజన పథకం కింద రైతుల ఖాతాల్లో వేయడం జరిగిందని తెలిపారు మరియు ఆగస్టు 7న .. 65 వేల మంది చేనేత కార్మికులకు 200.. 500 యూనిట్లు ఉచిత కరెంటు పథకం అమలు చేయబోతున్నారని తెలిపారు మహిళలు సంతోషంగా బస్సుల్లో ఉచితంగా వారి గమ్యం చేరుకు నేందుకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రాష్ట్రం మొత్తం ఎక్కడైనా ఉచితంగా ప్రయాణం చేసేందుకు ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం మొదలవుతుందని తెలిపారు.

చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలన్నీ అమలు చేస్తుంటే వైసీపీ నాయకులు వారి స్వార్థం కోసం వారి స్వలాభం కోసం వైసిపి పార్టీ కాలగర్భంలో ఎక్కడ కలిసిపోతుందని భయంతో వైసీపీ చిరునామా లేకుండా పోతుందనే భయంతో తెలుగుదేశం ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఒకపక్క చంద్రబాబు నాయుడు 18 గంటలు ప్రజల కోసం కష్ట పడుతూ ఉండడం రాష్ట్రం మొత్తం మీద చంద్రబాబు నాయుడు కి ప్రజలు ఆశీస్సులు అందిస్తుంటే వైసిపి నాయ కులకు వారికి ఏమి మాట్లాడాలో దిక్కుతోచక సూపర్ సిక్స్ పథకాల అమలు కాలేదని చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయని తెలిపారు వారి అసత్యపు మాటలు సోషల్ మీడియాలో వారు చేస్తున్న తప్పుడు ప్రకటనలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు చెప్పినవని చంద్రబాబు నాయుడు అమలు చేస్తుంటే ఏ వీధిలో వెళ్లినా కూడా చంద్రబాబు నాయుడు పరిపాలనకు బ్రహ్మరథం పడుతున్నారని ఇది ఒక మంచి ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో ప్రజలు హాయిగా సంతోషంగా ఉన్నారని ప్రజల నోటి నుండి వినిపిస్తున్న మాట ఇదే అన్నారు ఇప్పటికైనా వైసీపీ నాయకులు అప్పుడు ప్రకటనలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి అని హితవు పలికారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాస నాయుడు అమీర్ రోఫా హైదర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం-ప్రజల వద్దకే సేవలు

**గుత్తి – సూర్యవాస్తవం, ఆగస్టు 5:** ప్రజల చేతిలో ప్రభుత్వం – ప్రజల వద్దకే సేవలు అనే కార్యక్రమం కు అంకురార్పణగా వాట్సాప్ గవర్నె న్స్ ద్వారా ప్రజలకు సంబంధించిన 700 సేవలను మొబైల్ మన మిత్ర యాప్ ద్వారా పొందవచ్చు ను అందులో 59 మునిసిపల్ సేవలు, ట్యాక్స్‌లను భాధ ద్రతతో కూడిన మార్గదర్శకాలతో పన్నులు చెల్లింపు సర్వీసులను ప్ర జలకు అందిస్తున్నామని ర్యాలీ ద్వారా స్థానిక సాయిబాబా గుడి నుండి గాంధీ సర్కిల్ వరకు అవ గాహన కార్యక్రమము చేపట్టడం జరిగింది. మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ప్రకటన ద్వా రా తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ మేనేజర్ రాం బాబు,శానిటరీ ఇన్స్ పెక్టర్ మహ బూబ్ భాషా,హెల్త్ అసిస్టెంట్ నెట్టి కళ్ళు,మెప్మా అధికారులు చంద్రశే ఖర్,ప్రసన్నబాబు,సచివాలయ సి బ్బంది,మెప్మా ఆర్.పి లు,స్వయం సహాయక సంఘ సభ్యులు,ము న్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 7వ వార్డులో
## 'సుపరిపాలనలో తొలి అడుగు'



**గుత్తి– సూర్య వాస్తవం, ఆగస్టు 5:** గుత్తి పట్టణం 7వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి, గుత్తి ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటగా గుమ్మనూరు ఈశ్వర్ వార్డులో ఉన్న టీడీపీ జండాను ఆవిష్కరించిన అనంతరం ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు అమలు పరచిన సంక్షేమ పథకా లను వార్డు ప్రజలకు వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక, 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, వృద్ధులకు పెన్షన్స్ వంటివి క్రమం తప్పకుండ ఇచ్చారని నాయకు లు తెలిపారు,తల్లికి వందనం పథ కం ద్వారా ఇంట్లో ఎంతమంది చ దివే పిల్లలు ఉంటే అంతమందికి వారి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేసారని,మొన్నటి రోజున రైతులకు వారి ఖాతాలలో 7000 వేల రూపాయలు జమ చేశారు అని తెలిపారు,చంద్రబాబు నా యుడు పాలనలో అన్ని కులాల కు అన్ని మతాలకు,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అంది స్తున్నారని కాబట్టి మళ్ళీ ఆయ న్ని ప్రజలు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ కోరారు. ఈ కార్యక్రమం లో గుత్తి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు వెంటనే రద్దు చేయాలి
## - సిపిఎం ధర్నా



**గుత్తి – సూర్య వాస్తవం, ఆగస్టు 5 :** గుత్తి పట్టణం పవర్ సబ్‌స్టేషన్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించ డం జరిగింది స్మార్ట్ మీటర్‌ను రద్దు చేయాలని గుత్తి పవర్ సబ్ స్టేషన్ ఏడీఈకి అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మం డల కార్యదర్శి వి నిర్మల మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లు వెంటనే రద్దు చే యాలని సర్దుబాటు చార్జీలను తగ్గించాలని స్మార్ట్ మీటర్ల వల్ల కా ర్పొరేట్ సంస్థలకు లాభాలు పేద ప్రజలకు భారాలు వేయడం సరికాదన్నారు. సేకి ఒప్పందం రద్దు చేయాలని ఇప్పుడు ఉన్న మీటర్ కంటిన్యూ చేయాలని ఇప్పటికే ప్ర జలు చార్జీల బారాల తో చాలా ఇ బ్బంది పడుతున్నారని స్మార్ట్ మీ టర్ల వల్ల ప్రజలు ఎదుర్కొని ఇ బ్బందుల్ని గుర్తించు కొని స్మార్ట్ మీటర్లు వెంటనే రద్దు చే యాలని ఇప్పటికే పేద ప్రజల పైన సర్దుబా టు పేరుతో చార్జీలు విపరీ తమైన చార్జీలు వేయడంతో పేద ప్రజలు కట్టలేని స్థితిలో ఉన్నారు కూట మి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచిపోయి ప్రజల పైన భారా లు వేయడానికి చూస్తుంది అని మండిపడ్డారు ఇప్పటికైనా స్మార్ట్ మీటర్లు రద్దు చేయకపోతే రాబోవు దినాల్లో ఉద్యమాలు పోరా టాలు ఉధృతం చేస్తామని హెచ్చ రించారు ఈ కార్య క్రమంలో ఎస్ ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, నారాయణస్వామి మారి, బావమ్మ, రెడ్డమ్మ, మున్ని తదితరులు పాల్గొన్నారు.

## సుంకులమ్మను
## దర్శించుకున్న బీజేపీ నాయకులు



**పామిడి – సూర్య వాస్తవం, ఆగస్టు 5:** పామిడి మండలం గజరాంపల్లిలో వెలసిన సుంకులమ్మ పరమేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు ఓబీసీ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర కుమార్. ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు చౌహాన్ రంజిత్ నాయక్. ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు. శివకుమార్. యువ మోర్చా జిల్లా నాయకులు తేజేశ్వర్ రెడ్డి. పామిడి బిజెపి మండల అధ్యక్షులు చౌహాన్ అంజి నాయక్ అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ పూజారి సుధాకర్ స్వామి బిజెపి నాయకుల్ని అమ్మవారి కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకొని వారిని సత్కరించారు.

## ఆదాని సంస్థతో విద్యుత్ ఒప్పందాన్ని ప్రభుత్వం తక్షణం రద్దు చేసుకోవాలి

### - కదిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి షానవాజ్ డిమాండ్



**కదిరి– సూర్య వాస్తవం, ఆగస్టు 5:** ఇళ్ళకు, వ్యాపార సముదాయాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి కరెంటు బిల్లులు వసూలు చేయడం అనేది ప్రజల జీవన ప్రమాణాలను దివాలా తీస్తుందని కదిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎస్ షానవాజ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఈ సందర్భంగా షానవాజ్ మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ మాదిరిగా విద్యుత్ వినియోగదారులు ముందస్తుగా రీచార్జ్ చేసుకోవాలనే విధానం చాలా ప్రమాదకరమని ఆరోపించారు. ఈ ప్రక్రియలో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఒక్కో రేటు నిర్ణయించారని, ఇది ప్రజలను దోపిడీ చేయడమేనని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడం తక్షణం ఆపాలని, గతంలో ఆదాని సంస్థ తో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తోందని ఈ యొక్క ఒప్పందాన్ని తక్షణం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు లేదంటే ప్రజల ఆగ్రహానికి గురవుతారని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కదిరి పట్టణ అధ్యక్షుడు అల్లాబకష్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైనుల, జబివుల,సుహేల్, తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా పాలు వద్దు - తల్లిపాలే ముద్దు

### -ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక



**కదిరి – సూర్య వాస్తవం, ఆగస్టు 5:** పుట్టిన పసిబిడ్డకు డబ్బాపాలకంటే తల్లిపాలే ముద్దు అని ఐసిడిఎస్ కదిరి ప్రాజెక్ట్ సిడిపిఓ రాధిక, అర్బన్ సూపర్వైజర్ లక్ష్మీదేవి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుల్ల రెండవ అంగన్‌వాడి కేంద్రంతో పాటు జౌక్ పాలెం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఈనెల 1వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వాటి విశిష్టతను అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి వర్కర్లకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ రాధిక సూపర్వైజర్ లక్ష్మీదేవి హాజరై మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటలోపు పసిబిడ్డకు తల్లి ముర్రుపాలను తాపాలని పేర్కొన్నారు. డబ్బా పాలను తాపడం వల్ల బిడ్డ ఆరోగ్యం పాడవుతుందని వివరించారు. మురుపాలతో పాటు రెండు సంవత్సరాలు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులతోపాటు శిశువులకు కూడా ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని అందిస్తోందని అందువల్ల ప్రతి ఒక్క గర్భిణీ బాలింత ఈ పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని వివరించారు బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రుపాలు తాపిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ సూత్రాన్ని ప్రతి ఒక్క బాలింత పాటించాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

### - ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత



**కదిరి – సూర్య వాస్తవం, ఆగస్టు 5:** పుట్టిన పసిబిడ్డకు డబ్బాపాలకంటే తల్లిపాలే శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత పేర్కొన్నారు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం కదిరి మండలం కుమ్మర వాండ్ల పల్లి సచివాలయంలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు ఈనెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సూపర్వైజర్ మమత తెలిపారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలను తాగించాలని అప్పుడే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. తల్లి గర్భవతిగా ఉన్నప్పటి నుంచి అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ వర్కర్ల ద్వారా పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని తీసుకుంటే తల్లితోపాటు పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యవంతంగా ఉంటారని పేర్కొన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే డబ్బా పాలు పౌడర్లు కలిపిన పాలు పట్టకూడదని అలాంటి వాటివల్ల పసిబిడ్డలు అనారోగ్యాలకు గురవుతారని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భవతులు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని తల్లులతోపాటు బిడ్డలను కూడా ఆరోగ్యవంతంగా ఉంచాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కుమ్మర వాండ్లపల్లి, సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి

### - బ్యాంక్ అధికారులతో ఎస్పీ పి.జగదీష్ సమీక్ష







**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, ఆగస్టు 5:** అనంతపురం జిల్లాలోని బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద భద్రతా ప్రమాణాలు... ప్రజలు సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా ఉండటంలో బ్యాంకర్లు ఎలాంటి ముందస్తు అవగాహన చేపట్టాలి ... తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ .స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ సమీక్షలో బ్యాంకు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. ఆర్.బి.ఐ గైడ్లైన్స్ ప్రకారం ప్రతి బ్యాంక్ మరియు ఏటీఎంల వద్ద నిర్దేశిత భద్రతా ప్రమాణాలు తప్పక పాటించాలన్నారు. ప్రతి బ్యాంకు అదికారులు మీ బ్యాంకు ప్రవేశ/ నిష్క్రమణ మార్గాలు, చుట్టుపక్కల పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సీసీటీవీ కెమెరాలు అమర్చుకోవాలి. ఏటీఎంల వద్ద 24x7 పనిచేసే డే అండ్ నైట్ రికార్డు అయ్యి దృశ్యం క్లారిటీగా కనపడేలా అత్యాధునిక హెచ్ డి కెమెరాలను అమర్చడమే కాకుండా వాటి డేటా క్లౌడ్ స్టోరేజ్‌లో నిక్షిప్తం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఫిజికల్ సెక్యూరిటీ పరంగా బ్యాంకులు మరియు ఏటీఎంల వద్ద గల కిటికీలు మరియు గ్రిల్ గేట్లు స్ట్రాంగ్‌గా ఉండే విధంగా చూసుకోవాలి మరియు షట్టర్లకు నాణ్యత కలిగిన తాళాలు ఉపయోగిం చాలన్నారు. బ్యాంకు విధుల్లో నియమించుకునే తాత్కాలిక సిబ్బంది మరియు అవుట్‌సోర్సింగ్ భద్రతా సిబ్బందికి ముందుగా పోలీసు వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించాలనీ ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు నియమించబడిన బ్యాంకు అధికారులకు, సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసే సౌకర్యంతో కూడిన భద్రతా అలారం వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సెక్యూరిటీ, ఫైర్ సెక్యూరిటీ పరికరాల పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో బ్యాంకు ప్రాంతంలో లైటింగ్ బాగా ఉండే విధంగా చూడాలన్నారు. డిజిటల్ అరెస్ట్,లోన్ యాప్స్ , ఫిషింగ్ ఈమెయిల్స్, ఓటిపి ఫ్రాడ్స్, ఏపికే ఫైల్స్, ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్ గురించి ఖాతాదారులకు బ్యాంకులలో అప్రమత్తం చేస్తూ సైబర్ మోసాల గురించి అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలి. కస్టమర్లకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మీ బ్యాంక్‌లో అత్యవసర ఫోన్ కాల్ నెంబర్లు, సైబర్ క్రైమ్ కు సంబందించిన హెల్ప్ లైన్ నెంబర్లను స్పష్టంగా బ్యాంకులో ప్రదర్శించాలన్నారు. కొందరి ఖాతాదారుల ఖాతాలలో అతి పెద్ద మొత్తాలలో లావాదేవీలు జరిగినప్పుడు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్ల గురించి ఖాతాదారులను అప్రమత్తం చేయాలి. అధిక మొత్తం కల్గిన లావాదేవీలు జరుగుతున్న వారి ఖాతాలను వెరిఫై చేయాలి. క్షేత్ర స్థాయి పరిస్థితులపై పరిశీ లించాలి. అనుమానం వచ్చిన ఎడల వారి వివరాలు వెంటనే పోలీసు వారికి తెలియపరచి ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి బ్యాంకు అధికారులను సంప్రదించి నప్పుడు తక్షణ సహాయం కొరకు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం తెలియజేయాలి. 1930/ఎన్సీఆర్పీ పోర్టల్‌లో కంప్లైంట్ చేయించిన తరువాత మాత్రమే పోలీసువారిని సంప్రదించమని చెప్పాలి. సైబర్ నేరం జరిగిన తక్షణమే సదరు టోల్ ఫ్రీ నంబర్ కు గోల్డెన్ హవర్ లో కంప్లైంట్ చేయిస్తే తగు న్యాయం జరుగుతుందని తెలిపారు. అనంతరం... ప్రజలు సైబర్ నేరాలలో ఇరుక్కోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా పోలీసు శాఖ తయారు చేసిన పోస్టర్లను బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ గారితో పాటు, డీఎస్పీలు మహబూబ్ బాషా, వి.శ్రీనివాసరావు, జిల్లా స్పెషల్ బ్రాంచి, సైబర్ సెల్,డీసిఆర్బీ, సిసిఎస్ సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతి కుమార్, షేక్ జాకీర్, హరినాథ్ , వలీబాషా, ఎస్సై రాజశేఖర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ తో పాటు జిల్లాలోని 35 బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు వద్దు ఉచిత విద్యుత్ కావాలి




**రాప్తాడు– సూర్య వాస్తవం, ఆగస్టు 5 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో దోచుకోవడం మొదలుపెట్టారని సిపిఐ రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర పేర్కొన్నారు. సిపిఐ రాప్తాడు మండల సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా సిపిఐ రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రూ.15,485 కోట్లు భారం ప్రజలపై మోపింది. అలాగే గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది. గతంలో చంద్రబాబు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సంధర్భంగా టిడిపి అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో నాలుగు సార్లు విద్యుత్ బారాలను ప్రజలపై మోపాడు. గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యాడు. దోచుకోవడం మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలి. స్మార్ట్ మీటర్ల ఏర్పాట్లు ఉపసంహరించుకోవాలి. అదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. లేనిపక్షంలో రైతులను ప్రజలను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాల ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు కార్యవర్గ సభ్యులు వంశీ సిపిఐ కాలనీ శాఖ కార్యదర్శి ప్రసాద్ సిపిఐ నాయకులు మధు చంద్రశేఖర్ శాంతమ్మ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

### - ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ



**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం, ఆగస్టు 5:** జిల్లాలో గ్రామ మరియు వార్డు సచివాలయాల అంశాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పంచాయతీ సెక్టార్, జి ఎస్ డబ్ల్యూ ఎస్, తదితర అంశాలపై డిపిఓ, డి ఎల్ డి ఓ లు, మరియు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఈవో ఆర్డీలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లాలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయాలకు సంబంధించిన అంశాలలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా పారదర్శకంగా ప్రాధాన్యత కల్పించి పెండింగ్ లేకుండా వాటిని వెంటనేపూర్తిచేయాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సిటిజన్ ఫీడ్ బ్యాక్ ను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఆయా సచివాలయాల్లో దీనికి సంబంధించిన క్యూఆర్ కోడ్ పెట్టాలని ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిరోజు ఈ అంశాలపై పురోగతిని సాధించాలని అధికారు లను ఆదేశించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో సరిగా విధులు నిర్వర్తించని వారిపై చర్యలు తీసుకోవాలని హెచ్చరికను జారీ చేశారు. అలాగే నెగటివ్ ఫీడ్ బ్యాక్ ఉన్న మండలాలను గుర్తించి ఆయా ఎంపీడీవోలకు డిప్యూటీ ఎంపీడీవోలకు మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. ఇలాంటి ఫీడ్బ్యాక్ ఉన్న మండలాలపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా తల్లికి వందనం, ఈకేవైసీ సంబంధించి మదర్, చైల్డ్ ఈ కేవైసీ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, తల్లికి వందనం గ్రీవెన్స్ పెండింగ్‌లో ఉన్న వాటిని వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఏపీ సేవా సర్వీసెస్ డాష్ బోర్డు మనమిత్ర క్యాంపెయిన్‌లో పెండింగ్ పనులను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సిటిజన్ ఈ కేవైసీ ఆధార్ సీడింగ్ ఫర్ వాహన్ డేటా పెండింగ్ ను కూడా వేగంగా చేపట్టాలని, సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ కచ్చితంగా 100శాతం నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హౌసింగ్ ద్వారా గృహప్రవేశాల ప్రక్రియతో పాటు స్వమిత్ర గ్రామసభల నిర్వ హణ తదితర వాటి అమలులో పెండింగ్ ఉన్న మండలాల్లో పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లనుఅన్నిచోట్లపనిచేస్తున్నాయా లేదా గుర్తించేవిధంగాఅని క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని షెడ్లు లేని గ్రామాల్లో వాటిని ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టిని సారించాలని తెలిపారు. ప్రభుత్వం అయ్యే ఆర్ ఎస్ కాల్స్ ద్వారా సేవలు గురించి ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ స్వీకరించే అంశంలో నిర్లక్ష్యం చేయరాదని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటి చెత్తసేకరణలోపలుమండలాల్లో చాలా వరకు ఎక్కువగా నెగటివ్ రావడం జరిగిందని భవిష్యత్తులో అలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమస్య సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహోర్ జడ్పీ సీఈఓ శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్, జి ఎస్ డబ్ల్యూ జిల్లా కోఆర్డినేటర్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ

**- కష్టాల్లో ఉన్న పేద కుటుంబాన్ని ఆదుకున్న మార్కాపురం కాంగ్రెస్ నాయకులు**





**మార్కాపురం – సూర్య వాస్తవం, ఆగస్టు 5:** ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా బుల్లారం నాడు మార్కాపురం పట్టణంలోని స్థానిక డ్రైవర్స్ కాలనీలో మార్కాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారానికి తాము సహకరిస్తామని మీరందరూ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలవాలని కోరరూ. స్థానిక డ్రైవర్స్ కాలనీలో ఒక నిరుపేద ఇంటికి వెళ్లి వాళ్ల పరిస్థితిని చూసి చెలించి పోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ కుటుంబానికి బాసటగా ఉండాలని భావించి వారి ఆర్థిక పరిస్థితులు, కుటుంబ వ్యవహారాలు అడిగి తెలుసుకున్నారు గత మూడు సంవత్సరాల క్రితం తన భర్త షేక్ ఖాసిం ఖాన్ చని పోతే ఇప్పటికీ తమ వితంతు పెన్షన్ ఇవ్వలేదని, వర్షం వస్తే ఇల్లు కారుతుందని, నలుగురు ఆడపిల్లలతో సంసారం నెట్టుకొస్తున్నానని, ఒక్కొక్క రోజు పిల్లలకు ఆహారం కూడా ఇవ్వలేక పోతున్నానని చెప్పడంతో చెల్లించి పోయిన కాంగ్రెస్ నేతలు ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం అయిపోయిన తర్వాత జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి ఆ కుటుంబానికి కావలసిన నిత్యవసర సరుకులు, 50 కేజీల బియ్యం అందచేశారు. తన దాతృత్వంతో ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన షేక్ మహబూబ్ వలి నీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అభినం దించారు. ఈ సందర్భంగా ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్ర మాన్ని నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కొనసాగించాలని, ప్రజా సమస్యలు తెలుసుకు ని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని మార్కాపూర్ పట్నంలోని అన్ని వార్డుల్లో తిరిగి వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన చేపడతామని, అలాగే పార్టీ సంస్థగత నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ యూసుఫ్, బిలాల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.




## హత్య కేసులో నిందితురాలి అరెస్ట్

**మదనపల్లె – సూర్య వాస్తవం, ఆగస్టు 5:** హత్య కేసులో పరారీలో ఉన్న నిందితురాలని మంగళవారం తాలూకా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు స్థానిక డిఎస్పి కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. హత్యకేసుకు సంబంధించి డిఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ 2024 అక్టోబర్ 28న జగన్ కాలనీకి చెందిన స్వర్ణకుమారిని స్థానికంగా ఉంటున్న వెంకటేష్, అతని తల్లి యల్లమ్మ, నీరుగట్టువారిపల్లి గజ్జలకుంటకు చెందిన అనిల్, అతని తల్లి రమాదేవిలు పథకం ప్రకారం బంగారు నగలు అపహ రించేందుకు హత్య చేశారన్నారు. ఈ కేసులో వెంకటేష్ , ఎల్లమ్మ, అనిల్ లు ఇదివరకే అరెస్టు కాగా మరో నిందితురాలు రమాదేవి పరారీలో ఉన్నారన్నారు. ఆమె ఆచూకీ తెలియడంతో అరెస్ట్ చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తాలూకా సిఐ కళా వెంకటరమణ, క్రైమ్ సీఐ చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

# ఆగస్టు 19 నుంచి పీ4 అమలుకు ప్రభుత్వ నిర్ణయం

**- ఉద్యమ స్ఫూర్తితో... పీ-4 అమలుకు కృషి చేయాలి**
**- బంగారు కుటుంబాలకు అవసరమైన తోడ్పాటు అందించాలి**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**






**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, ఆగస్టు 5:** ఈ నెల 19 నుంచి పి4 అమలుకు ప్రభుత్వ నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పి4 (ప్రభుత్వ- ప్రైవేటు- ప్రజల- భాగస్వామ్యం) కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు మెరుగైన తోడ్పాటు ఇచ్చేందుకు ఉద్యమ స్ఫూర్తితో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి పి4 (ప్రభుత్వ- ప్రైవేటు- ప్రజల- భాగస్వామ్యం) కార్యక్రమంపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, సిపిఓ వెంకట్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా మాట్లాడుతూ.... రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడానికి పి4 (ప్రభుత్వ-ప్రైవేటు-ప్రజల- భాగస్వామ్యం) కార్యక్రమాన్ని వినూత్నంగా రూపొం దించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో మార్గదర్శులుగా నమోదైన వారు బంగారు కుటుంబాల అవసరాల మేరకు చేయూతను ఇవ్వడం ద్వారా వారు జీవితంలో ఇంకా ముందుకు రాణించే అవకాశం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా 250 మంది బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వడానికి తాను కూడా మార్గదర్శిగా నమోదు కావడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రపంచంలో తలసరి ఆదాయంలో తెలుగు వారు ప్రథమంగా ఉన్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆగస్టు 19 నుంచి పి4 అమలుకు నిర్ణయించడం జరిగిందని ఇందుకు సంబంధించి మార్గదర్శకాలను, విధివిధానాలపై ఒక బుక్లెట్ రూపొందించడం జరిగిందన్నారు. ఆగస్టు 15వ తేది నాటికి పి4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబా లకు మార్గదర్శులుగా అనుసంధానం చేయడం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు జిల్లాలో ఈ నెల 19 నుంచి పి4 అమలును ఒక ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన కోసం బంగారు కుటుంబాలుగా నమోదైన వారికి చేయూతను ఇవ్వడం కోసం ఆగస్టు 15లోగా మార్గదర్శకుల నమోదు పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాలను ఆదుకోవడంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటీర్ గానే జరగాలన్నారు. ఎవరిని బలవంతం చేయవద్దని... సహాయం చేయాలనే మనసున్నా సమయం లేని వారు ఉంటారని, మనసున్న వారు, మానవత్వం కలిగిన అలాంటి వారిని గుర్తించి పి4 వేదిక ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలను జారీ చేశారు.

## ఇరగం రెడ్డి సుబ్బారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**





**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, ఆగస్టు 5:** ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంటి మిట్ట మండలంలోని కోనరాజుపల్లె పంచాయతీలో ఇంటింటి ప్రచారంలో వైఎస్ఆర్సిపి జెడ్పిటిసి అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డితో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో వైసీపీకి బ్రహ్మారథం



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, ఆగస్టు 5:** ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుబ్బారెడ్డికి మద్దతుగా పార్టీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. సాలబాద్, మలకటిపల్లి, రాచపల్లి గ్రామాల్లో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, కడప మేయర్ కె.సురేష్ బాబు, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి, జిల్లా జడ్పీ చైర్మన్ రామ్ గోవింద్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. పార్టీ అభ్యర్థి సుబ్బారెడ్డి విజయానికి జనం నుంచి వస్తున్న మద్దతు చూస్తుంటే వైయస్ఆర్సీపీ విజయం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## విద్యార్థి, విద్యార్థినులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, ఆగస్ట్ 05 :** ప్రతి విద్యార్థి, విద్యార్థినులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లక్కిరెడ్డిపల్లి ఎస్సై రవీంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక విశ్వ భారతి పాఠశాల నందు ట్రైనీ ఎస్.ఐ. సుష్మితతో కలిసి ఆయన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రవీంద్ర బాబు మాట్లాడుతూ ఎక్కడైనా ఆడపిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే స్కూల్ యాజమాన్యం దృష్టికి కానీ, పోలీసు వాళ్లకు కానీ తెలియజేస్తే వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మగపిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపునప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని, ఎక్కడైనా త్రిబుల్ రైడింగ్ చేసినట్టు తమ దృష్టికి వస్తే వారిపైన కఠిన చర్యలు తప్ప వన్నారు. అనంతరం ట్రైనీ ఎస్.ఐ. సుస్మిత మాట్లాడుతూ ఎక్కడైనా ఎవరైనా ఆడపిల్లలను ఏడిపించడం, ఆటపట్టించడం లేదా ఆడపిల్లలకు 18 సంవత్సరాలు వయస్సు పూర్తి కాకముందే పెళ్లి చేయడానికి ప్రయత్నిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. ఆడపిల్లలకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్.రామచంద్రయ్య , కరెస్పాండెంట్ కె.రఘునాథరాజు, హెడ్మాస్టర్ రవీంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఎన్పికుంట మండలంలో ‘పొలం పిలుస్తోంది’



**నంబుల పూలకుంట –సూర్య వాస్తవం, ఆగస్టు 5 :** మండలం పరిధిలోని బందారు చెట్లపల్లి ,పి కొత్తపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వ హిం చారు ఈ కార్యక్రమంలో భా గంగా ఆయన ఆయా గ్రామ సభల్లో మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సం. సంబంధించి రైతులందరూ ఆయా రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ పంట నమోదు చేసుకోకపోతే సకాలంలో ప్రభుత్వం ఇచ్చే పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్ గాని, యాంత్రీకరణ మొదలగు పథకాలకు అనర్హులుగా గుర్తించ బడతారు. కనుక ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి అని తెలిపారు. అలాగే పిఎం కిసాన్ పథకం కి సంబంధించి మండలంలో మొత్తం 6010 మంది లబ్ధిదారులకు గాను 2000 రూ. చొప్పున 1.20 కోట్లు అలాగే అన్నదాత సుఖీభవ కి సంబంధించి 6658 మంది లబ్ధిదారులకు గాను ఒక్కొక్క రైతుకు 5000 రూ. చొప్పున 3.32 కోట్లు రైతులు ఖాతాల్లో జమ అయ్యాయి అని వారు తెలిపారు. అలాగే అన్నదాత సుఖీభవకు సంబంధించి 255 మంది రైతులు యన్ పీ సీఐ లింక్ అప్ పెండింగ్ లో ఉన్నవారు వారి యొక్క బ్యాంక్ అకౌంట్ కి ఆధార్ నెంబర్ యన్ పీ సీఐ లింక్ చేయించుకోవాల్సిందిగా వారు తెలిపారు. అలాగే లబ్ధి పొందని రైతులు ఎవరైనా ఉంటే పాస్ బుక్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తో సమీపంలోని రైతు సేవా కేంద్రాలకు గాని లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. లోకేశ్వర రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకృష్ణ నాయక్, ఆఫియా, రైతులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థిని గెలిపించండి

**- మంత్రి మండిపల్లికి ఘన స్వాగతం పలికిన టీడీపీ నాయకులు**



**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, ఆగస్టు 5:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు కడప జిల్లా, ఒంటిమిట్ట లో జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పర్యవేక్షణ బాధ్యతలలో భాగంగా ఒంటిమిట్టలో నామినేషన్లు వేసిన పలువురు అభ్యర్థు లతో మాట్లాడి, వారి నామినేషన్ విత్డ్రా చేసుకొని టిడిపి అభ్యర్థిని గెలిపిం చవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, పుంగనూరు ఇన్చార్జి చల్లా బాబు, ఒంటిమిట్ట మండల నాయకుడు వెంకటనరసయ్య సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంచండి

### - ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసిన ఎంఈఓ



**పెళ్లకూరు– సూర్యా వాస్తవం, ఆగస్టు 05:** ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులలో కనీస సామర్థ్యాలను పెంపొందించడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి మించల శంకరయ్య తెలియజేశారు. విద్యార్థులు వినడం, చదవడం ,రాయడం, నిజ జీవితంలో వాటిని వినియోగించుకోవడం తదితర సామర్థ్యాల పైన అలాగే మెరుగైన నైపుణ్యాల పైన ఉపాధ్యాయుల దృష్టి సారించాలని సూచన చేయడం జరిగింది. త్వరలో జరగనున్న పరీక్షల లోపల సిలబస్ పూర్తిచేయాలని, అలాగే వాటి ఫలితాలను విద్యార్థులు అసైన్మెంట్ బుక్లెట్ నందు నమోదు చేయాలని ఎంఈఓ తెలిపారు. బియ్యం భూషణ్ –ఎండిఎం అమలు తీరును పరిశీలించడానికి రాష్ట్ర పరిశీలకులు, శ్రీదేవి విచ్చేసిన సందర్భంగా పాఠశాల పరిసరాలు, అలాగే వంట సరుకులు భద్రపరచు గది ,ప్రతి వంట చేయు గది, వంట చేయు పాత్రలను పరిశుభ్రంగా ఉంచుకొని, వంట చేయువారు పరిశుభ్రంగా ఉండేలా, వంట శుచి శుభ్రత ఉండేలా, మెనూ పాటించేలా ఉండాలని ,ప్రధాన ఉపాధ్యాయులకు ,మరియు ఉపాధ్యాయులకు తెలియజేశారు. అదేవిధంగా ఎస్ఆర్కే విద్యా కానుక కిట్లు పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ అందరికీ అందజేసి వాటిని సక్రమంగా భద్రపరుచుకోవాలని అందరి విద్యార్థులు యూనిఫామ్ తో రావాలని తెలియజేశారు. అదేవిధంగా డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ ని గుర్తించి వారిని పాఠశాలలో చేర్చుకునే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సహకారంతో కార్యచరణ చేపట్టాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మంచి పనితీరును కనబరిచే విద్యార్థికి అలాగే పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దీని ఆధారంగానే పాఠశాలకే స్టార్ గ్రేడ్స్ ని ఇస్తారనే ఎంఈఓ మించల శంకరయ్య తెలియజేశారు.

## నిందితులు అరెస్టు- రిమాండ్



**పెళ్లకూరు– సూర్యా వాస్తవం, ఆగస్టు 05:** మండలంలోని పునబాక తూర్పు కండ్రిగ గిరిజన కాలనీకి చెందిన అమాస దుర్గ (27) ఆత్మహత్యకు కారణమైన నిందితులు నీలం వెంకటసుబ్బయ్య, నీలం మస్తానమ్మ, షేక్ అబ్దుల్ బాషాలను మంగళవారం స్థానిక పోలీసులు అరెస్టు చేసి నాయుడుపేట సివిల్ కోర్టుకు హాజర పరిచినారు. మృతురాలు తల్లి అమాస వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరపరచడంతో 15 రోజులు రిమాండ్ విధించడం జరిగింది. అమాస దుర్గ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన మస్తానమ్మ, అబ్దుల్ భాష, వెంకటసుబ్బయ్యలు కలిసి దాడికి పాల్పడడమే కాకుండా పరుష పదజాలంతో అవమానకరంగా దుర్భాషలాడారు. దాంతో తీవ్ర మనస్థాపానికి గురైన దుర్గా పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. దుర్గ ఆత్మహత్యకు కారకులైన వారిపై బాధితురాలు తల్లి వరలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీని కలిసి జరిగిన ఘటనపై ఫిర్యాదు చేసింది. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి నాయుడుపేట సివిల్ కోర్టులో హాజరు పరిచారు. నిందితులకు 15 రోజులు రిమాండ్ విధించారు. నిందితుల అరెస్టుతో బాధితురాలి కుటుంబ సభ్యులు న్యాయం గెలిచిందని, నిందితులకు కఠిన శిక్ష పడాలని కోరారు.

## అనంతపురంలో భారీ వాన

### - జలమయమైన పలు కాలనీలు



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, ఆగస్టు 5:** అనంతపురంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసాయి సాయంత్రం 6.30 నుంచి మొదలైన గాలివాన నగరాన్ని ముంచెత్తుతోంది. రహదారులన్నీ జలమయ మయ్యాయి, చాలా ప్రాంతాల్లోని రహదారులపై మోకాలి లోతు నీళ్లు పారాయి.దీంతో డ్రైన్లు పొంగి వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. వర్షపు నీరుతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఉమా నగర్లో వర్షపు నీరు చేరి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.

## పత్తికొండలో వినాయక చవితి పీస్ కమిటీ మీటింగ్

### - పత్తికొండ సిఐ ఆధ్వర్యంలో సమావేశం



**పత్తికొండ టౌన్ –సూర్య వాస్తవం, ఆగస్టు 5:** పత్తికొండ పట్టణంలోనీ స్థానిక కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఈనెల ఏడవ తేదీ గురువారం నాడు పత్తికొండ గణేష్ ఉత్సవ సమితి పీస్ కమిటీ నిర్వహించనున్నట్లు పత్తికొండ పోలీస్ వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ సీఐ ఆధ్వర్యంలో ఆర్డిఓ, డి.ఎస్.పి, ఎమ్మార్వో హాజరవుతారని తెలిపారు. పత్తికొండ గణేష్ ఉత్సవ సమితికి చెందిన ప్రతి ఒక్క సభ్యులు, వినాయక విగ్రహాలు నిర్వాహకులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాల్సిందే

### - పి.రామచంద్రయ్య



**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం, ఆగస్టు 5 :** విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాల్సిందేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య డిమాండ్ చేశారు. సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ కూడలి నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం వేసిన విధంగా ప్రజలపై విద్యుత్ భారాలు వేయబోమని, విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ఎన్నికల సమయంలో కూటమి నాయకులు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట తప్పి, సామాన్య ప్రజలపై పెను భారం పడేవిధంగా విద్యుత్ చార్జీల విపరీతంగా పెంచేశారని విమర్శించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని తక్షణమే విరమించుకోవాలని, ప్రజలపై మోపిన ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలను తగ్గించేంతవరకు అన్ని వర్గాల ప్రజలు వామపక్ష పార్టీలు చేసే ఉద్యమంలో కలిసి రావాలన్నారు. విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే కూటమి ప్రభుత్వానికి పతనం తప్పదని వారు హెచ్చరించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారి దీప్తికి వినతి పత్రం అందజేశారు. సిపిఐ మండల కార్యదర్శి యు. కారుమంచి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రాజా సాహెబ్, సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, పెద్ద ఈరన్న, వామపక్ష పార్టీల ప్రజా సంఘాల నాయకులు. కాశి .వెంకటరామిరెడ్డి. నెట్టి కంటయ్య, రంగన్న, మాదన్న గిడ్డయ్య గౌడ్, సిద్ధ లింగప్ప, ఎం. కే. సుంకన్న, పెద్దయ్య, అల్తాఫ్ చిన్నముని, రవికుమార్, శివ.నరసన్న, రవిచంద్ర, కాశీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### -లేకుంటే ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తాం : ఏపీయూడబ్ల్యూజే




**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం, ఆగస్టు 5 :** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి పిలుపు మేరకు డిమాండ్స్ డేలో భాగంగా నాలుగు స్తంభాల కూడలి నుండి పత్తికొండ ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్న నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఎం.రంగన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా నియోజకవర్గ అధ్యక్షులు ఎం.సాల్ రంగడు గౌరవ సలహాదారుడు ఎం నాగరాజు, లక్ష్మీనారాయణలు పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాతఅక్రిడిటేషన్ కార్డులను పొడిగించకుండా కొత్తకార్డులు మంజూరు చేయాలన్నారు.రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలలో జర్నలిస్టు యూనియన్లకు ప్రాతినిథ్యం కల్పించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రమాధభీమా పథకం తక్షణమే అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయాలని,విశ్రాంత పాత్రికే యులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయుల పించన్లను మనరాష్ట్రంలో ప్రారంభించాలని, యాంటీ అటాక్ కమిటీలు పునరుద్దరించాలని, రైల్వేపాస్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో భరత నాయక్ కు డిమాండ్లతో కూడిన వినిత పత్రం అందజేశారు,ఈ కార్యక్రమంలో ఏపీయూ డబ్ల్యూజే, పత్తికొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఓబులేష్, నియోజకవర్గ నాయకులు రాజు గుప్తా, వి.హనుమంతు, ఎం. రమేషు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పవన్, షఫి, షేక్షావలి జాఫర్, రంగన్న, బద్రీనాథ్ , గోపాలకృష్ణ, జయరాంనాయక్, భీమేష్, నారాయణ, రాజశేఖర్, నజీర్, నరేష్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

### - సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

### - అనంతరం ఏవో శ్రీధర్ కు వినతి పత్రాన్ని అందజేసిన పాత్రికేయులు



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, ఆగస్టు 5 :** జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు బచ్చోటి భాస్కర్, తాలూకా అధ్యక్షులు ఇండ్లూరి చిన్న వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జర్నలిస్టుల డిమాండ్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం తక్షణమే అక్రిడేషన్లు రెన్యువల్ చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన అక్రిడేషన్లు మంజూరు చేయాలన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్నప్పటికీ నేటికీ జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్లు మంజూరు చేయలేదన్నారు. అంతేకాకుండా పాత్రికేయుల సంక్షేమానికి పెద్దపీట వెయ్యడంతో పాటు దాడులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగానే సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్రీధర్ కు వినతి పత్రాన్ని అందజేసి జర్నలిస్టుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఏవో సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మలిశెట్టి సుబ్బ నరసయ్య, ఎస్ కళాంజలి, సీనియర్ జర్నలిస్టు త్రివిక్రమ్, ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు,తేజం రవిచంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, కార్య నిర్వహకులు ఉదయగిరి కళ్యాణ్,మండ్ల శ్రీహరి, చామంచి వెంకట సుబ్బయ్య, చౌడవరం నరసింహులు, నాగేంద్ర ప్రసాద్, కొమ్మినేని మధుసూదన్, శివ, అనిల్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే కొత్త అక్రిడేషన్ కార్డులు

### - సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ – సూర్య వాస్తవం,ఆగస్టు 5:** అతి త్వరలోనే రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రిడేషన్ కార్డులు ఇస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన ప్రక్రియ అంతా పూర్తయిందని, రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకొని కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. అలాగే వివిధ ప్రాంతాలలో పలువురు మంత్రులు కూడా సమస్య లను సీఎం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల డిమాండ్స్ డే జరిగింది. ఈ సందర్భంగా విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి పార్థసారధిని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరు శివ రాష్ట్ర నాయకులు ఏడుకొండలు పలువురు జర్నలిస్టులు మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ తమ ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో పూర్తి సానుకూలతతో ఉందని, జర్నలిస్టుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూల దృక్పథంతో ఉన్నారని, సమస్యలన్నిటిని పరిష్కరి స్తామని ఆయన హామీ ఇచ్చారు. రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలో దీనికి సంబంధించి తుది నిర్ణయం తీసుకోబోతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన అక్రిడేషన్లను ఇప్పటివరకు ఎన్డీఏ ప్రభుత్వం పొడిగిస్తూ వస్తుందని, ఇప్పటికైనా కొత్త అక్రిడేషన్లు మంజూరు చేయాలని మంత్రి పార్థసారధి దృష్టికి యూనియన్ నాయకులు తీసుకెళ్లారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, విశ్రాంతి జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ,ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి సమర్పించిన వినతి పత్రంలో యూనియన్ నాయకులు పేర్కొన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఒంగోలు లో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ని, అద్దంకి లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ను, పాలకొల్లులో సాగునీటి పారుదల శాఖ మంత్రి రామానాయుడు , సచి వాల యంలో కార్మికశాఖ మంత్రి సుభాష్, రాజమండ్రిలో మంత్రి దుర్గేష్, విజయవాడ లో మంత్రి సత్యకుమార్ ను. ఇతర ఆయా జిల్లాలలో పలువురు ప్రజాప్రతినిధులు ను యూనియన్ నాయకులు కలిసి వినతి పత్రాలు ఇచ్చారు. ఆ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి ఎన్డీఏ ప్రభుత్వం సానుకూలంగా ఉందని వారు పేర్కొన్నారు. బుధవారం మంత్రివర్గ సమావేశంలో సమస్యలను సిఎం దృష్టికి తీసుకుపోతామని హామీ ఇచ్చారు.. ఇప్పటికీ అందిన సమాచారం మేరకు ఏపీయూ డబ్లూజె పిలుపు మేరకు వందకు పైగా అసెంబ్లీ నియోజక వర్గాలలో జర్నలిస్టులు కార్యక్రమాలలో పాల్గొన్నారని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావు తెలిపారు.






# కార్మికుల డిమాండ్లకు నిర్మాతల మండలి నో

## -నిబంధనల ప్రకారం వేతనాలు కోరుతున్న కార్మికులు



వేతనాలు పెంచాలంటూ సినీ కార్మికులు చేస్తున్న సమ్మె వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సినీ కార్మికుల సమ్మె డిమాండ్లకు నిర్మాతల మండలి నో చెప్పింది. యూనియన్ సభ్యులతో సంబంధం లేకుండా ప్రతిభ ఉన్న వారికి అవకాశం ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ప్రతిభ కలిగిన వారికి మంచి అవకాశాలు కల్పిస్తామంటూ అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనకు అధికారిక వెబ్‌సైటును, మెయిల్ ఐడీని జత చేసింది. ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు సోమవారం నుంచి సమ్మె చేపట్టిన సంగతి తెలిసిందే. వర్కర్లకు 30 శాతం వేతనం పెంచిన నిర్మాతల సినిమాలకు పనిచేసి, ఇవ్వని వారి సినిమాల షూటింగ్స్‌కు వెళ్లకూడదని కార్మికులు నిర్ణయం తీసుకున్నారు. దీనిపైన చర్చించిన నిర్మాతల మండలి పైవిధంగా నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్ ఈవిధంగా మాట్లాడారు.'పేద సినీ కార్మికులకు మేము వ్యతిరేకం కాదు. వారికి ఎప్పుడూ అండగానే ఉంటాం. ఫిలిం ఛాంబర్‌తోనే 'మా' అసోసియేషన్ కలిసి వెళు_ందని మంచి విష్ణు చెప్పారు. లేబర్ యాక్ట్ ప్రకారం నిర్మాతలు ఒక్కో కార్మికుడికి భారీగానే వేతనం చెల్లిస్తున్నారు. ఐటీ ఎంప్లాయీస్ కన్నా యూనియన్ కార్మికులకు జీతాలు ఎక్కువ ఉన్నాయి. ఏడెనిమిది లక్షల రూపాయలు చెల్లిస్తేనే యూనియన్‌లో సభ్యత్వం ఇస్తున్నారు. మా కార్మికులతోనే పని చేయాలి అని యూనియన్ వాళ్ళు చెప్పడం తప్పు. కాంపిటేటివ్ కమిషన్ ఆఫ్ ఇండియా రూల్స్‌ని కూడా ధిక్కరించి సమ్మెకు పిలుపు నిచ్చారు. ఫెడరేషన్ వాళ్ళవి ఏకపక్ష నిర్ణయాలు. మేం చట్ట పరంగా న్యాయంగా వెళ్తున్నాం. నిర్మాతల పరిస్థితే బాగోలేదు. ఇలాంటి సమయంలో సమ్మె చేయడం సరికాదు. కార్మికులు కూడా మాతో కలిసి వస్తారని ఆశిస్తున్నాం. స్వార్థ పూరిత విధానాలతో కాకుండా అందరం ఒక కుటుంబం లాగా కలసి చర్చించు కుందాం' అని అన్నారు.

### - నిబంధనల ప్రకారం కార్మికులు రావాల్సిన వేతనాల వివరాలు ఇవి..

తెలుగు సినీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు గతంలో నిర్మాతల మండలి ఇచ్చిన హామీమేరకు 30 శాతం వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఒప్పందం ప్రకారం మూడేళ్ల తర్వాత జూన్ 30కే ఈ పెంపు వర్తింపజేయాల్సి వుంది.అయితే గత నాలుగు నెలలుగా తాము డిమాండ్ల గురించి తెలియజేస్తున్నా నిర్మాతల మండలి పట్టించుకోకపోవటం లేదని కార్మికులు వాపోతున్నారు. ఇప్పటికే అనేక దఫాలుగా సమావేశాలు నిర్వహిం చిన నిర్మాతల మండలి నుంచి సానుకూల స్పందన లేదని తెలుగు ఫిలిం ఇండిస్టీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఆలిండియా ఫిలిం ఎంప్లాయీస్ కాన్ఫెడరేషన్-యుఎన్‌ఐ-ఎంఇఐ అనుబంధం) ఆధ్వర్యంలో ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్‌కుమార్ వల్లభనేని, ప్రధానకార్యదర్శి అమ్మిరాజు కులిమిల్లి, కోధికారి టి.వి.అలెగ్జాండర్ (అలెక్స్) ఆవేదన వ్యక్తంచేశారు.కార్మికుల తరపున ప్రాతినిధ్యం వహించే 13 యూనియన్లతోపాటుగా 24 క్రాఫ్ట్‌ల్లో పనిచేసే వారికి వేతన పెంపుదల వర్తిస్తుంది. 30 శాతం పెంచిన నిర్మాతల షూటింగులకు మాత్రమే కార్మికులు హాజరు కావాలని ఆదివారం నాయకత్వం ప్రకటన విడుదల చేసింది. గత కొన్ని రోజులుగా వేతనాల విషయంపై ఫిల్మ్ ఫెడరేషన్ ఫిల్మ్ ఛాంబర్‌లో నాలుగు దఫాలుగా చర్చలు జరిపింది.



## 'మాస్ జాతర' నుంచి

# 'ఓలే ఓలే' సాంగ్ విడుదల

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. 'మాస్ జాతర' కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను మెప్పించి.. సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. మొదటి గీతంగా విడుదలైన 'తు మేరా లవర్' అందరినీ ఉర్రూతలూగించింది. ఇప్పుడు రెండవ గీతంగా 'ఓలే ఓలే'ను విడుదల చేసింది చిత్ర బృందం. అందరూ కాలు కదిపేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ గీతముంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల తెరపై కనిపిస్తే ఆ సందడే వేరు. 'ఓలే ఓలే' పాటతో ఈ జోడి మరోసారి ఆకట్టుకుంది. ఇద్దరూ పోటాపోటీగా నర్తించి పాటను మరో స్థాయికి తీసుకెళ్ళారు. రవితేజ తన వింటేజ్ స్టెప్పులతో అలరించారు. శ్రీలీల తన అసాధారణ నృత్య ప్రతిభతో మరోసారి కట్టిపడేశారు. ఇద్దరూ కలిసి ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా తెరపై మెరుపులు మెరిపిస్తున్నారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో తనదైన శైలిలో స్వరపరిచిన 'ఓలే ఓలే' మాస్ రాజా అభిమానులకు, మాస్ ప్రేక్షకులకు విందు భోజనంలా ఉంది. థియేటర్లలో ప్రేక్షకుల చేత.. ఈలలు, చప్పట్లతో స్టెప్పులు వేయించేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ గీతం సాగింది. ఇక ప్రతిభావంతులైన రోహిణి సోరట్ తన గాత్రంతో పాటకు మరింత జోష్ తీసుకొచ్చారు. భాస్కర్ యాదవ్ దాసరి అందించిన సాహిత్యం ఉల్లాసంగా, ఆకర్షణీయంగా ఉంది. పాట యొక్క మూడ్‌కి సరిగ్గా సరిపోయే మాస్ ఫ్లేవర్‌తో ఆయన సాహిత్యం నిండి ఉంది. సంగీతం, సాహిత్యం, గాత్రం అన్నీ చక్కగా కుదిరి.. 'ఓలే ఓలే'ను అదిరిపోయే మాస్ గీతంగా మలిచాయి.








# ఇంగ్లండ్ టూర్ దిగ్విజయం

## - టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీలో పలు రికార్డులు నమోదు

ఇంగ్లండ్-భారత్ జట్ల మధ్య జరిగిన టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీలో పలు రికార్డులు నమోదయ్యాయి. ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా ఒక దశలో 1-2తో వెనుకబడినా.. సిరీస్‌ను సమం చేసిన తీరు వర్ణణాతీతం. తొలి మూడు టెస్టులు ముగిసేసరికే సిరీస్ ఓటమి కోరల్లో నిలిచిన భారత్.. నాల్గో టెస్ట్‌ను డ్రా చేయడంతోపాటు ఐదో టెస్ట్‌ను విజయంతో ముగించింది. దీంతో భారతజట్టు సాధించిన చిరస్మణీయ విజయాల్లో ఒకటిగా ఇంగ్లండ్ పర్యటన సుదీర్ఘకాలం నిలిచిపోనుంది. ఈ క్రమంలోనే ఇరుజట్ల ఆటగాళ్లు పలు రికార్డులను బ్రేక్ చేశారు. శుభ్‌మన్ గిల్, కెఎల్ రాహుల్, జైస్వాల్, జడేజా, పంత్‌తో పాటు ముఖ్యంగా హైదరాబాద్ పేసర్ మహ్మద్ సిరాజ్, ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్, బెన్ స్టోక్స్ ఈ జాబితాలో నిలిచారు.

**నమోదైన రికార్డుల్లో కొన్ని:** ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ 754 పరుగులు చేసి సునీల్ గవాస్కర్(732పరుగులు, వెస్టిండీస్‌పై 1978)లో పేర ఉన్న రికార్డును తిరగరాసాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజ కెప్టెన్ డాన్ బ్రాడ్‌మన్(810పరుగులుబీ 1936-37) రికార్డును బ్రేక్ చేయలేకపోయాడు. గిల్(754) టెస్ట్ సిరీస్‌లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో సునీల్ గవాస్కర్ (వెస్టిండీస్‌పై 774బీ 1970-71) తర్వాత రెండో స్థానంలో నిలిచాడు. కెప్టెన్‌గా అరంగేట్రం టెస్ట్‌లోనే సెంచరీ కొట్టిన ఐదో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాత్రమే. బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో 269 (డబుల్ సెంచరీ) కొట్టిన ఐదో భారత కెప్టెన్‌గా గిల నిలిచాడు. అంతకుముందు పటౌడీ, సచిన్, ధోనీ, కోహ్లి మాత్రమే కెప్టెన్లుగా డబుల్ సెంచరీలు కొట్టారు. బర్మింగ్‌హామ్‌లో 269, 161పరుగులతో నాటౌట్‌గా నిలిచిన గిల్.. కోహ్లి(293), గవాస్కర్(344) పేర ఉన్న రికార్డును బ్రేక్ చేశాడు. లార్డ్స్ పిచ్‌పై ఐదు వికెట్లు తీసిన జస్ప్రీత్ బుమ్రా.. లాలా అమర్‌నాథ్, కపిల్‌దేవ్, చంద్రశేఖర్, భువనేశ్వర్ కుమార్, వినోద్ మన్కడ్, చేతన్ శర్మ, ఇషాంత్ వర్మ, మహ్మద్ నిస్సార్, సురేంద్ర నాథ్ సరసన నిలిచాడు. ఈ పిచ్‌పై సెంచరీ కొట్టిన భారత ఓపెనర్‌గా కెఎల్ రాహుల్.. ఇంగ్లండ్‌పై అత్యధిక సెంచరీలు కొట్టిన ఓపెనర్‌గా రికార్డు సృష్టించాడు. టెస్టుల్లో భారతజట్టు 6పరుగుల తేడాతో గెలవడం ఇదే తొలిసారి. 2004లో ముంబయిలో ఆస్ట్రేలియాపై 13 పరుగుల తేడాతో గెలిచింది. ఒక టెస్ట్ సిరీస్‌లో 500కు పైగా పరుగులు ముగ్గురు భారత బ్యాటర్లు కొట్టడం ఇదే తొలిసారి. గిల్(754), కెఎల్ రాహుల్(532), జడేజా(516) రాణించారు. వికెట్ కీపర్ రిషబ్ పంత్(8సెంచరీలు) లీడ్స్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ సెంచరీలు కొట్టి ధోనీ రికార్డును బ్రేక్ చేయగా.. ధోనీ పేరనున్న (ఆరు సెంచరీలు) రికార్డును బ్రేక్ చేశాడు. ఇంగ్లండ్‌పై అత్యధికసార్లు ఐదు వికెట్లు సాధించిన రికార్డు కపిల్‌దేవ్ పేర(12)ను బుమ్రా బ్రేక్ చేశాడు.ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన మహ్మద్ సిరాజ్ (23వికెట్లు) జస్ప్రీత్ బుమ్రా(2021-22)ను సమం చేశాడు. జస్ప్రీత్ బుమ్రా 14 వికెట్లు తీసినా.. ఓవరాల్‌గా ఇంగ్లండ్‌పై అత్యధిక వికెట్లు తీసిన ఇషాంత్ శర్మ(51) ఆల్‌టైమ్ ఇండియన్ రికార్డును సమం చేశాడు. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక ఓవర్లు బౌల్ చేసిన పేసర్ల జాబితాలో సిరాజ్ రెండోస్థానంలో నిలిచాడు. బుమ్రా(187ఓవర్లుబీ ఇంగ్లండ్‌పై 2021-22) రికార్డును సిరాజ్(185.3ఓవర్లు) బ్రేక్ చేయలేకపోయాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో భారతజట్టు 336 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. దీంతో 2019లో (318 పరుగుల తేడాతో) గెలిచిన రికార్డు బ్రేక్ అయ్యింది. ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్ట్ సిర్‌లో భారత్ 3,809 పరుగులు చేసింది. ఇది గతంలో 3,270 పరుగులుగా ఉంది. ఇక ఆస్ట్రేలియా 3877పరుగులు (1989) యాషెస్ సిరీస్ రికార్డు బ్రేక్ కాలేదు. ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్-ఇంగ్లండ్ జట్లు కలిపి మొత్తం 7,187పరుగులు చేశాయి. ఇది టెస్ట్ క్రికెట్ చరిత్రలో రెండో అత్యుత్తమ స్కోర్. 1993లో ఆరు టెస్ట్ మ్యాచ్‌ల యాషెస్ సిరీస్‌లో(7,221 పరుగులు) నమోదయ్యాయి. టెస్టుల్లో రెండో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా రూట్ (13,543పరుగులు) నిలిచాడు. ఈ క్రమంలో ద్రావిడ్(13,288), కల్లిస్(13,289), పాంటింగ్(13,378) బ్యాటర్లను అధిగమించాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన భారత దిగ్గజ బ్యాటర సచిన్ టెండూల్కర్(15,921పరుగులు) రికార్డు పదిలంగానే ఉంది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో 7వేల పరుగులు, 200 వికెట్లు తీసిన మూడో ఆటగాడు బెన్ స్టోక్స్ మాత్రమే. అంతకుముందు కల్లిస్(దక్షిణాఫ్రికా), డ్యారీ సోబర్స్ మాత్రమే ఈ ఫీట్‌ను అందుకున్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )